# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 11, నవంబర్ 2025 16 పేజీలు




## మూగబోయిన తెలంగాణ అస్తిత్వ గొంతు

ఖమ్మం కల్చరల్ నవంబర్ 10 ప్రభాతవార్త:

తెలంగాణ అస్తిత్వ గొంతుక, రచయిత అందెశ్రీ ఆకస్మాత్తుగా కనుమూయడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, తెలంగాణ కు తీరని లోటు ఏర్పడిందని దళిత, బహుజన,

16వ పేజీలో...





2వ పేజీలో...

## రైతులు దళారుల వద్ద.. దగా పడొద్దు

- వరి, పత్తి, మక్క కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి
- రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వసతులు
- అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల

కొత్తగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త:

సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల, సహకార,సంబంధిత అధికారులతో ధాన్యం, కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన





2వ పేజీలో...

## స్థానిక సంస్థల ఎన్నికలపై.. సందిగ్ధం

- ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిలకడ లేని వైఖరి
- బీసీ రిజర్వేషన్‌పై హైకోర్టు తీర్పు ప్రభావం
- నవంబర్ 12 క్యాబినెట్ భేటీ నిర్ణయాత్మక రోజు?
- స్థానిక సంస్థలు లేనందున అభివృద్ధి నిలిచిపోయిన గ్రామాలు
- కేంద్ర నిధుల నిలుపుదలతో పంచాయతీల పరిస్థితి క్లిష్టం
- ప్రభుత్వ ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి
- ఎన్నికల షెడ్యూల్ పై ప్రభుత్వం నుండి హైకోర్టుకు వివరణ

ఏన్కూరు, ప్రభాతవార్త

తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలపై అస్పష్టత నెలకొని నెలలు గడుస్తుండగా.. ఇప్పుడు పరిస్థితి నిర్ణయాత్మక దశకు చేరింది.గ్రామీణ అభివృద్ధి నిలిచిపోవడం..కేం ద్ర నిధులు నిలువరించబడడం..రెండు సంవత్స రాలుగా స్థానిక సంస్థలు పనిచేయక పోవడం..అన్నీ కలిసి ప్రజల్లో అసహనాన్ని పెంచుతున్న పరిస్థితుల్లో ప్ర భు త్వం త్వర లో ఎన్నికలు నిర్వహించాల్సిందే నన్న ఒత్తిడి పెరుగుతుంది.స్థానిక ఎన్నికల నిర్వహ ణలో కీలకమైన అంశము..రిజర్వేషన్ల పునర్విభజన..బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదించిన 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగ పరిమితిని అతిక్రమించిందని హైకోర్టు స్ప ష్టం చేసిన నేపథ్యంలో..ప్రభుత్వం మరోసారి

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి
- ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నవంబర్ 10, ప్రభాతవార్త:

2వ పేజీలో...

- సోను, సతీష్‌లు పథకం ప్రకారం లొంగిపోయారు
- మావోయిస్టు పార్టీ ప్రజా యుద్ధ పంథానే కొనసాగిస్తుంది
- మావోయిస్టు అగ్రనేత అభయ్ పేరిట లేఖ విడుదల





భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

రాజకీయంగా దిగజారిన ద్రోహులు సోను, సతీష్ లకు
మా పార్టీ పంథాను తప్పు పట్టే హక్కు లేదు
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథానే కొనసాగిస్తుంది

2వ పేజీలో...

## దిగజారిన ద్రోహులకు మా పార్టీ పంథాను తప్పుబట్టే.. హక్కులేదు

భద్రాద్రి కొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి

రాజకీయంగా దిగజారిన ద్రోహులు సోను, సతీష్ లకు మా పార్టీ పంథాను తప్పు పట్టే హక్కు లేదని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథానే కొనసాగిస్తుందని భారత కమ్యూ నిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట సోమవారం విమర్శలతో కూడిన సంచలన లేఖ ప్రత్యక్షమైంది. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొనే

## దిగజారిన ద్రోహులకు మా పార్టీ పంథాను తప్పు పట్టే హక్కు లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఉంది. మా పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఉన్న సోను, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా ఉన్న సతీష్ లు అవకాశవాదంతో, విచ్ఛిన్నకర వైఖరితో మరి కొందరు కేడర్ లను మోసగించి తీసుకుని వెళ్లి మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వాలకు లొంగిపోయారని, రాజకీయంగా దిగజారిన వీరిద్దరూ మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందం చేసుకుని, పథకం ప్రకారం లొంగిపోయారని, దాదాపు 3 నెలల క్రితమే మహారాష్ట్ర ముఖ్యమంత్రి సోను లొంగిపోయేందుకు తమతో సంప్రదించారని పత్రికా ముఖంగా ప్రకటించారని పేర్కొన్నారు. సతీష్ పాత్రికేయుల ద్వారా ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారని, ఈ సంప్రదింపుల మేరకు, కొద్ది కాలం పాటు ఈ ప్రాంతాలలో ఆపరేషన్ లను నిలిపి వేస్తున్నట్టుగా గఢ్ చిరోలి జిల్లా పోలీసు అధికారి బహిరంగంగా ప్రకటించారని, నారాయణపూర్ జిల్లా పోలీసు అధికారి ఆదేశాలు జారీ చేసారని, ఈ రెండు రాష్ట్రాలలో గఢ్చిరోలి, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాల ప్రభుత్వ సాయుధ బలగాలు రక్షణ కల్పించాయని,రెండు రాష్ట్రాల సరిహద్దులో ఇంద్రావతి నదీ తీరంలో, దాని సమీప ప్రాంతాలలో అక్టోబర్ 13వ తేదీ నుంచి 16వ తేదీన వీరు లొంగిపోయే వరకు పెద్ద ఎత్తున బలగాలను మొహరించాయని,వీరి లొంగుబాటును సుగమం చేసాయని తెలిపారు. గడచిన దశాబ్దాల తమ రాజకీయ జీవితాన్ని వీరిద్దరూ ఈ రకంగా వర్గ సామరస్య ధోరణితో, రాజ్యంతో కుమ్మక్కై ముగించుకున్నారని విమర్శించారు. కానీ వీరు రాజకీయ దిగజారుడును కప్పి పుచ్చుకునేందుకు పార్టీ పంథాను తప్పు పడుతున్నారని, ప్రస్తుత దేశ కాల పరిస్థితులలో వచ్చిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక ప్రజా యుద్ధ వ్యూహానికి కాలం చెల్లిందని, అందువల్ల సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నామని, బహిరంగంగా ప్రజా పోరాటాలలో పాలు పంచుకుంటామని చెబుతున్నారని, అలాగే మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంబాళ్ల కేశవరావ్ అమరుడు కావడానికి ముందు ఆయుధాలు విడిచిపెట్టి శాంతి చర్చలకు సిద్ధం కావాలని అన్నారని చెబుతున్నారని, ఇది శుద్ధ తప్పు, సోను, సతీష్ లు వాస్తవాలను వక్రీకరించి చెబుతున్నారని పేర్కొన్నారు. వాస్తవానికి, శాంతి చర్చలకు సంబంధించి సతీష్ అవగాహనలో ఉన్న లోపాలను వివరిస్తూ అమరుడు కామ్రేడ్ సంబాళ్ల కేశవరావ్ అతనికి ఉత్తరాలు రాసారని, ఈ ఉత్తరాలలో, ఆయుధాలు విడిచిపెట్టడం గురించి పార్టీ ఆలోచించరాదని, అటువంటిదంటూ ఏమన్నా ఉన్నా కూడా అది కేంద్ర కమిటీ మాత్రమే ఆలోచించాల్సిన విషయం అని వివరించారని, ప్రపంచ విప్లవోద్యమ చరిత్రలో ఆయా దేశాలలో తీవ్రమైన నిర్బంధం విరుచుకుపడినప్పుడు విప్లవ పార్టీలు అనేక నష్టాలు చవి చూసాయని, ప్రజలు కష్టాలు, కడగండ్ల పాలయ్యారని పేర్కొన్నారు. కగార్ ఆపరేషన్ లో ఎదుర్కొంటున్న నష్టాలను నివారించేందుకు కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో 2024 ఫిబ్రవరి, ఆగస్టులలో రూపొందించిన ఎత్తుగడలను అమలు చేసేందుకు దృఢంగా పూనుకోవాలని, అలాగే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎక్కడికక్కడ ఎత్తుగడలు చేపట్టాలి కాబట్టి ఆయుధాలు విడిచిపెట్టి శాంతి చర్చలకు వెళదామన్నది కామ్రేడ్ సంబాళ్ల కేశవరావ్ అభిప్రాయం కాదు అని స్పష్టంగా తెలియజేస్తున్నామని లిఖించారు. దేశ కాల పరిస్థితులలో మార్పుల గురించి చర్చించిన కేంద్ర కమిటీ 2021లో భారత దేశంలో ఉత్పత్తి సంబంధాలలో మార్పులుమన రాజకీయ కార్యక్రమం దస్తావేజును రూపొందించిందని, దేశంలో భూస్వామ్యం ఒక మేరకు బలహీనపడినప్పటికీ, ఇప్పటికీ భూస్వామ్యమే ప్రధాన వైరుధ్యంగా ఉన్నదని, అలాగే పెట్టుబడిదారీ సంబంధాలలో గతంతో పోల్చుకున్నప్పుడు కొన్ని మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, మెజారిటీ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, భూమి సమస్య మౌలికమైనదని, కాబట్టి దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాను కొనసాగించాలని,దేశంలో గడచిన దశాబ్దాలలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ కారణంగా వచ్చిన మార్పులను వివరంగా చర్చించి, ఎత్తుగడలలో మార్పులను రూపొందించిందని, ఆయా ప్రాంతాలలో నిర్దిష్ట పరిస్థితులను బట్టి ఎత్తుగడలు ఎక్కడికక్కడ చేపట్టాలన్న మార్గ దర్శకత్వం అందించిందని, ఈ దస్తావేజుపై వచ్చిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చిందని, ఈ దస్తావేజుతో సోను కానీ సతీష్ కానీ విభేదం వ్యక్తం చేయలేదని, ఇప్పుడు తమ అభిప్రాయాలను దస్తావేజుకు భిన్నంగా బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. భారత దేశంలో కానీ మరే దేశంలో కానీ విప్లవోద్యమంలో ఉద్యమం పురోగమిస్తున్నందుకే దోపిడీ పాలక వర్గాలు నిర్బంధ క్యాంపెయిన్ లు చేపడతాయని, ఈ క్రమంలో విప్లవోద్యమం ఆటుపోట్లకు, ఎగుడు దిగుడులకు, మలుపులు మెలికలకు గురి అవుతుందని,ప్రజలలో బలహీనుల నుంచి రాజ్యానికి ఉపయోగపడే శక్తులు తయారవుతాయని, తీవ్రమైన నష్టాలు ఎదురవుతాయని, అయితే వీటి వల్ల పార్టీలు వ్యూహం మార్చుకోవని, వ్యూహం దేశ కాల పరిస్థితులపై మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలిపారు. పార్టీ ఎన్నడూ తన లోపాలను, పొరపాట్లను కప్పి పుచ్చుకోదని,పార్టీ, ప్రజా సైన్యం, ఐక్య సంఘటన అనే మూడు అద్భుత ఆయుధాలతో భారత కార్మికవర్గ అగ్రగామిగా విప్లవోద్యమానికి మార్గదర్శకత్వం వహించడంలో జరిగిన పొరపాట్లను కాంగ్రెస్ అనంతర 14 సంవత్సరాల కార్యాచరణను సంశ్లేషించి, విశ్లేషించిన కేంద్ర కమిటీ 2020లో రూపొందించిన కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్షలో పేర్కొందని వివిధ సర్కులర్ లలో పేర్కొందని, వీటి గురించి పార్టీలో సభ్యుల వద్ద నుంచి పై స్థాయి కమిటీల వరకు ఎవరికైనా చర్చించే హక్కు, మార్పులు, చేర్పులు చేసే హక్కు ఉంటుందని,పార్టీ నిబంధనావళిని అనుసరించి ఈ రకమైన చర్చ చేయడం బాధ్యత గల కార్యకర్తలు చేయవలసిన పని అని తెలిపారు.పరిస్థితులకు తగిన విధంగా తమను తాము ఎదిగించుకోకపోవడం వల్లనే సోను, సతీష్ లు పెడతోవ పట్టారని,వారిలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర, వ్యవహారపర లోపాలను పై, తమ, కింది స్థాయి కమిటీల నుంచి వస్తున్న విమర్శలను స్వీకరించి, సరిదిద్దుకోవాలన్న నిజాయితీ కొరవడడంతో నేడు ఈ స్థితికి చేరుకున్నారని, పైగా కేంద్ర కమిటీని దుమ్మెత్తి పోస్తున్నారని, కేంద్ర కమిటీ సభ్యునిగా సోను కమిటీలో చర్చ చేయకుండా, కేంద్ర కమిటీ ఏకగ్రీవంగా నిరాకరించిన తన అభిప్రాయాలను ప్రజలకు అపీల్ పేరుతో బహిరంగం చేయడం అతనిలో రాజకీయ దిగజారుడును, అవకాశవాదాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఎస్ జడ్ సీ స్థాయిలో సతీష్ కేంద్ర కమిటీ అందించిన సైద్ధాంతిక, రాజకీయ అవగాహనను, ఎత్తుగడలను చొరవతో అమలు చేయగలిగితే ఉద్యమానికి ఎంతగానో ఉపయోగపడేది కానీ తన స్వంత అంచనాలతో కొనసాగాడని, ఈ ఇద్దరూ శత్రు నిర్బంధాన్ని అతిగా అంచనా వేసుకున్నారని,సుదీర్ఘ విప్లవ క్రమాన్ని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. అనేక నష్టాలు పొందడం, ఈ సంవత్సరం కేంద్ర కమిటీ సభ్యులు ఎనిమిది మంది అమరులు కావడం, కగార్ ప్రారంభమయిన నాటి నుంచి ఇప్పటి వరకు 16 మంది రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు, పదుల సంఖ్యలో డీవీసీ, ఏసీ స్థాయి సభ్యులు, పార్టీ, పీఎల్ జీఏ సభ్యులు, విప్లవ ప్రజానీకం అమరులు కావడంతో, నష్టాలను నివారించుకోలేకపోతున్నామన్న ఆందోళనకు గురి అయిన కొందరు కేడర్ లు సోను, సతీష్ లు పార్టీ పంథాకు భిన్నంగా పెడమార్గంలో చెప్పిన సాయుధ పోరాట విరమణ, బహిరంగ కార్యకలాపాలే మార్గంగా భావించారని,పై స్థాయి కమిటీ సభ్యులుగా సోను, సతీష్ లు చెప్పిన దానిని నమ్మారని,ఇది వారి అవగాహనా లోపమని, సుదీర్ఘ కాల రాజకీయ ఆచరణలో నేర్చుకున్న విషయాలను, ప్రజలు వారిపై పెట్టుకున్న ఆశలను మననం చేసుకుని వారంతా పునరాలోచించాల్సిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల.. ఎన్నికలపై సందిగ్ధం

(మొదటి పేజీ తరువాయి..)

50 శాతం మొత్తం రిజర్వేషన్ పరిమితి లోనే ఎన్నికలు నిర్వహించే దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.హైకోర్టు.. ప్రభుత్వం నుండి స్పష్టమైన ఎన్నికల షెడ్యూలు అడిగినప్పటికీ ప్రభుత్వం నవంబర్ 24 వరకు గడువు కోరడం రాజకీయ వర్గాలలో చర్చ నియాంశ మైంది.ఈ నేపథ్యంలో నవంబర్ 12వ తేదీ జరగనున్న క్యాబినెట్ సమావేశం అసాధారణ ప్రాధాన్యతను సంతరిం చుకుంది.ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ పై..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.గతంలో ఆమలు చేసిన విధంగానే మొత్తం రిజర్వేషన్లు 50 శాతంకు పరిమితిని చేసి..పార్టీ పర ముగా బీసీలకు న్యాయ పరంగా ఆమోద యోగ్యమైన రీతిలో రిజర్వేషన్లు కేటాయి ంచి ఎన్నికల బాట పట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.ఇక గ్రామాలలో అభివృద్ధి పనులు ఆగిపోవడం..కేంద్ర నిధుల నిలుపుదలతో గ్రామపంచాయతీల ఆ ర్థిక వ్యవస్థ దెబ్బ తినడం..ప్రజల్లో ప్రభుత్వంలో పెరుగుతున్న అసంతృప్తి..ఇవన్నీ క లిసి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి ఇక అవకాశం లేద న్న పరిస్థితి నెలకొల్పాయి.కాబట్టి 12వ తేదీ క్యాబినెట్ సమావేశం తర్వాత..స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉధృతంగా కనిపిస్తుంది.రాష్ట్ర రాజకీ యాలలో కీలక ప్రభావం చూపే ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అన్న ఆసక్తి రాజకీయ వర్గాలతో పాటు.. ప్రజల్లో కూడా పెరుగుతుంది.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఖమ్మం, నవంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా గోదావరి నదీ హారతి



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త**

భద్రాచలం గోదావరి నదీ తీరం కార్తీక మాసం మూడవ సోమవారం ను పురస్కరించుకొని భక్త జనసంద్రమైంది. వందలాదిమంది భక్తులు తెల్లవారుజామునే పవిత్ర గౌతమీనది పుణ్యస్నానం ఆచరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. అర్చకస్వాములు స్వామివారికి విశేష పుష్పాలంకరణ, తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు..

"మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది."

అదేవిదంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళ గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని అర్చకస్వాములు అత్యంత మనోహరంగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రాలు,

మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్ఛరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి సిబ్బంది పాత్రే కీలకం



*తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు విషయంలో ఐకెపి సిబ్బంది పాత్ర కీలకమని తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఐకెపి కార్యాలయంలో ఏపిఎం జి. రవికుమార్ అధ్యక్షతన ఐకెపి సిబ్బందికి అవగాహన కల్పించారు. తహశీల్దార్, ఏఓ ఎండి. తాజుద్దీన్‌తో కలిసి ఖరీఫ్ సీజన్‌లో రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ముందుగానే గన్నీ సంచుల ఇబ్బంది లేకుండా ఏఈఓ ద్వారా తేమ శాతం నిర్ధారించుకుని, కొనుగోలు చేస్తే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ఏఓ ఎండి. తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఏఈఓ రెండు నుంచి మూడు గ్రామాల్లో క్రమ పద్ధతి ప్రకారం తేమ శాతాన్ని పరిశీలించి, టోకెన్లు జారీచేస్తారని ఏఈఓ సర్టిఫికెట్ ఇవ్వని ఏ రైతు ధాన్యాన్నికూడా కొనుగోలు చేయవద్దని సూచించారు. ఏపీఎం రవికుమార్ మాట్లాడుతూ ఐకెపి సిబ్బంది ప్రతి ఒక్కరు కలెక్టర్ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, బిఓఎలు, ఏఈఓలు, ఇంఛార్జిలు పాల్గొన్నారు.

## పోస్ట్ పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

*తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త*



ఖమ్మం కార్పోరేషన్‌కు చెందిన ఓ వ్యక్తి కేంద్ర మంత్రి బండి సంజయ్ చనిపోయారని ఫొటో స్టేటస్‌లో పెట్టడాన్ని నిరసిస్తూ మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బ్రతికున్న వ్యక్తి చనిపోయారని పోస్టు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ గాదె కృష్ణారావు, రాయల రమేష్, చౌడా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో మోసం చేస్తున్న కాటాలపై లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు



*తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త*

రిమోట్ కంట్రోల్ ద్వారా రైతులను మోసం చేస్తున్న కాటాలపై లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు చేసి, కేసులు నమోదు చేశారు. ఇటీవల కాలంలో వెయింగ్ మెషిన్ల ద్వారా పత్తి కొనుగోలు చేస్తూ రిమోట్ ద్వారా కాటాలో రైతులను మోసం చేస్తున్నారని ఫిర్యాదులో అందిన నేపథ్యంలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ కె.సుభాష్ సిబ్బంది దాడులు నిర్వహించి, ఇద్దరిపై కేసులు నమోదు చేసి, సరైన ధృవపత్రాలు లేని కాటాలను జప్తు కూడా చేశారు.

## ఇసుక టిప్పర్ లారీ సీజ్

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

ఆంధ్రా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ లారీని పోలీస్‌లు పట్టుకొని సీజ్ చేశారు. అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు తన సిబ్బందితోవాహన తనిఖీలు చేస్తుండగా మండలంలోని ఊట్లపల్లి వద్ద టిప్పర్‌ను అదుపులోకితీసుకున్నారు. ఇట్టి ఇసుకను ఆంధ్రాలోని కొవ్వూరు నుండి దమ్మపేటకుతరలిస్తున్నట్లుగా గుర్తించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అండర్ 19 వాలీబాల్‌కు ఎంపికైన అక్షయ్‌కుమార్

*తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త*



అండర్ – 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ పోటీలకు నారాయణపురంకు చెందిన సంగసాని అక్షయ్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈ నెల 11 నుండి 15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే నేషనల్ వైజ్ అండర్ – 19 వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి అక్షయ్‌కుమార్‌కు ఉత్తర్వులు అందాయి. 2023లో జరిగిన సబ్ జూనియర్స్ వాలీబాల్ పోటీల్లో కూడా తెలంగాణ నుంచి ఆడటం జరిగింది. తండ్రి శ్రీనివాసరావు నారాయణపురంలో పాస్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే అక్షయ్‌కుమార్ వాలీబాల్‌లో ఆడుతున్న తీరును గమనించి, చిన్నప్పటి నుంచే ప్రోత్సహించడంతో వాలీబాల్‌లో గుర్తింపు పొందడంతో పాటు చదువులో కూడా రాణిస్తున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్‌కుమార్‌ను వాలీబాల్ కమిటి సభ్యులు అక్షయ్‌ను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ కృష్ణ, జివిఆర్, రోబో, శ్రీకాంత్ సైదులు, షేక్ ఈసుబ్ పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత ముగ్గురు వ్యక్తులు రిమాండ్.

*తిరుమలాయపాలెం, నవంబర్ 10( ప్రభాత వార్త)*

అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులను తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని సంత రోడ్ లో ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా సుబ్లేడు నుండి ఖమ్మం వైపు వెళుతున్న ఆటోను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనపడ్డారు. వెంటనే ఆటోను తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్ దొరికింది. వారిని విచారించగా మేడిదపల్లి గ్రామానికి చెందిన గుంజ మహేష్, ధమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పప్పుల కళ్యాణ్ గా నిర్ధారించి వారి వద్ద నుండి 100 గ్రాముల ఎండు గంజాయి, ఒక ఆటో, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ఎవరు విక్రయించారు. ఎక్కడ నుండి తీసుకుని వస్తున్నారని అడుగగా సుబ్లేడు గ్రామానికి చెందిన పోలెపొంగు ఉపేందర్ అని తెలిపినారు. దీంతో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు విక్రయించడం, సేవించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరస్వామి, ప్రసాద్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి :

*నేలకొండపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం నందు గొర్రెల కాపరి మెట్టెల వెంకన్న యాదవ్ కు చెందిన గొర్రెల మంద పై ఆదివారం అర్థ రాత్రి వీధి కుక్కలు దాడి చేసి బీభత్సం సృష్టించాయి. వీధి కుక్కల సామూహిక దాడిలో 20 గొర్రెలు మృతి చెందాయి. ఈ గొర్రెల మృతితో గొర్రెల కాపరి మెట్టెల వెంకన్న యాదవ్ కు దాదాపు రూ.3లక్షలు నష్టం వాటిల్లింది. ఈ సంఘటనతో బాధితుడు మెట్టెల వెంకన్న యాదవ్ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తీవ్రంగా నష్ట పోయిన తనను ప్రభుత్వం ఆధుకోవాలని ˇ కోరుతున్నారు.

## అదుపు తప్పితే.. ప్రాణాపాయమే..

*కొణిజర్ల నవంబర్ 10 ప్రభాత వార్త:*



మండల పరిధిలో రహదారులు ఎక్కడ చూసినా గుంతలు పడి ఆద్వాణ్ణంగా తయారవ్వడమే కాక కొన్నిచోట్ల పెద్ద పెద్ద గోతులగా ఏర్పడి నిత్య యమపాషాల్లా దర్శనమిస్తూ, ఏ క్షణాన అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని, ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వాహన దారులు ప్రయాణించాల్సిన దుస్థితి కొణిజర్ల మండల రహదారుల్లో దాపరించి మూడు సంవత్సరాలుగా అనుభవిస్తున్నా ఉన్నా సంబందించిన ఆర్ అండ్ బీ అధికారులు ప్రయాణికుల బాధలను వీసమంతైనా పట్టించుకోకుండా నిరక్ష య ధోరణితో వ్యవహరిస్తుండడం ప్రయాణనదారులకు శాపంగామారింది. ఖమ్మం వైరా జాతీయ రహదారి మధ్యలో కొణిజర్ల, తనికెళ్ళ గ్రామాల నుండి తాటిపూడి వరకు ఆర్ అండ్ బి లింకు రోడ్డు రహదారులు అనుసంధానంగా నిర్మించడం జరిగింది. ఇట్టి రహదారి రోడ్డుమార్గమధ్యలో చిన్నమునగాల గ్రామ సమీంలో రోడ్డుకు ఆనుకొని పెద్ద గొయ్యి పడి యమపాశంలా దర్శనమిస్తూ, మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా సంబందించిన ఆర్ అండ్ బి అధికారులు ప్రమాద హెచ్చరికలా ముందస్తు గురించి గుంతను పూడ్చడానికి ముందుకు రాకపోవడం, వారి నిరక్ష య ధోరణి ఏ విధంగా ఉందో ఈ నాలుగు అడుగుల లోతు గొయ్యే సాక్ష యం. కాగా ఇట్టి రోడ్డులో ప్రయాణ దారుడికి ఎదురుగా పెద్ద లారీ లాంటి వాహనం వస్తే, ఏమరపాటున ప్రక్కకు తొలిగితే అదుపు తప్పి గుంతలో పడి ప్రాణాపాయం సంబవించే అవకాశం లేకపోలేదు. వెంటనే అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి కాలు నుజ్జు నజ్జు రన్నింగ్ బస్ దిగుతుండగా ప్రమాదం

*ఇల్లందు టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త:*



ఇల్లందు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రన్నింగ్ బస్సులో నుంచి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు వెనుక టైర్ కింద పడి జైన్ మహేందర్ అనే వ్యక్తి కాలు నుజ్జునుజ్జు అయ్యింది. వివరాల్లోకి వెళితే ఇల్లెందు నుంచి కొత్తగూడెం వెళ్తున్న ఆర్టీసీ బస్సు లో ముందుగా తల్లిని బస్సు ఎక్కించి తర్వాత కుమారుడు జైన్ మహేందర్ సైతం బస్సు ఎక్కాడు. ఈ క్రమంలో తిరిగి రన్నింగ్ లో ఉన్న బస్సులో నుంచి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు మహేందర్ కుడికాలు బస్సు చక్రాల కింద పడి మజ్జు నజ్జు అయింది. వెంటనే స్థానికులు మహేందర్ ని స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపడుతున్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

*ముదిగొండ ప్రభాతవార్త :*



ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే, కృష్ణా జిల్లా గండ్రాయి గ్రామానికి చెందిన రాయల కుమార్ (50) అనే వ్యక్తి వల్లభి–బాణాపురం ప్రధాన రహదారిపై ద్విచక్రవాహనంపై ముదిగొండ వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో బైకు అదుపుతప్పి రోడ్డుపై రోడ్డు పక్కన పడిపోయాడు ఇది గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే స్పందించి కుమార్‌కు సంబంధించిన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రమాద స్థితిలో ఉన్న కుమార్‌ను ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సాయిబాబా మందిరంలో విభూది అభిషేకం





*వైరా టౌన్ నవంబర్ 10 (ప్రభాతవార్త)*

కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా వైరాలోని శిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం సూత్రాత్మక భవాని శంకర్ స్వామి వారికి విభూదిఅభిషేకం నిర్వహించారు. విభూతి అభిషేకం చేసేటప్పుడు సంకల్పం చెప్పుకోవాలని మమ ఇహ జన్మని పూర్వ జన్మని జన్మ కృత పాపక్షయార్థం పరమేశ్వర సంపూర్ణ అనుగ్రహ సిద్ధ్యర్థం ప్రదోషకాలే బస్మాభిషేకం కరిష్యే కలిసే ఈ విధంగా సంకల్పం చెప్పుకోవాలని ఓం నమశ్శివాయ అని జపిస్తూ 1018 సార్లు 108 రోజులు చేయాలని ఇది ఎవరైనా చేయొచ్చని ఏదైనా



ఆటంకాలు వచ్చి ఆపిన మళ్ళీ కొనసాగించాలని తెలిపారు. శివునికి విభూతితో నీటితో చేసే ఈ అభిషేకం బస్మాభిషేకం చేసేటప్పుడు నిష్టగా ఉండాలని ప్రదోష కాల సమయంలో ఈ పూజ వె ఖ ద ల ం పె ట్టే ట వ్ప్ప డ ం స్థానమాచరించి రోజంతాఓం నమశ్శివాయ అని జపించాలని ఆశిష్ పాండే తెలిపారు. సాయంత్రం మూడవ కార్తీక సోమవారం రోజున సహస్ర నామార్చన సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల కార్యక్రమం ప్రారంభం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు రాని వారికి 17 వారాలపాటు వాలంటీర్లు చదువు నేర్పిస్తారని, గ్రామాలను గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు కరదీపికలు, నిరక్షరాశులకు అభ్యాసన పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో,ఎంపీవో, ఏపీఎం, పర్ణశాల ఇన్చార్జి హెచ్ఎం ప్రభాకర్,



వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# వనవాసీకు 50 కేజీల బియ్యం వితరణ

**చర్ల, నవంబర్ 10 ( ప్రభాతవార్త ):**

వనవాసీ కళ్యాణ కొమరం భీం విద్యార్ధి నిలయంకు బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన రైతు నల్లూరి కృష్ణార్జున్ రావు 50 కేజీల బియ్యం వితరణగా అందచేసి దాతృత్వం చాటుకున్నారు. సోమవారం కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్ లకు బియ్యం అందచేసారు. ఈ సందర్భంగా కృష్ణార్జున్ రావు మాట్లాడుతూ పేద విద్యార్ధుల చదువులకు ఇటువంటి వితరణలను అందచేయడం సంతృప్తి నిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులతో పాటు క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు జీవితంలో స్దిరపడాలని అన్నారు. చదువులపై దృష్టి సారించి తల్లిదండ్రులు, దాతల కళలకు సాకారం చేయాలని విజ్ఞప్తి చేసారు. నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్ధుల అభ్యున్నతికి




తాము మరింత ఉత్సాహంగా పని చేస్తున్నామని, దాతల దాతృత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు చర్లకు చెందిన రైతు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ నాగమణి దంపతులు కార్తీక సోమవారం సందర్భంగా విద్యార్థులకు సోమవారం రాత్రి భోజనం, పండ్లను ఏర్పాట్లు చేసారు. కార్యక్రమంలో నిలయ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, ముదిగొండ సతీష్ పాల్గొన్నారు.

# సిపిఐ శతవసంతాల ముగింపు సభను జయప్రదం చేద్దాం

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**




పీడిత తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వతంత్రానికంటే ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ముగింపు సభ ఖమ్మం కేంద్రంగా జరగనుందని ఈ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. శత వసంత ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక డివిజన్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26వ తేదీ నాటికి వందేళ్లు పూర్తి అవుతుందని, భారత స్వతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ళ నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ఉరి కొయ్యలను ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా నేనని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ ఒక గుణపాఠం కావాలని చెప్పారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు కవులు కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు తమ తమ ప్రాంతాల నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. 5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందని, ఎర్ర జెండా నీడలో ఆమరులైన ప్రతి ఒక్కరికి ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, సత్యానంద్, గుంజి రామారావు, శోభన్, సీతారామ రాజు, సాయిరాం, సూరిబాబు, సతీష్ రామ శంకర్, ఉమాదేవి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కరీం ఆకస్మిక మృతి బాధాకరం

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త:** వృత్తిపట్ల అకుంఠిత దీక్ష తన ఉద్యోగమే దైవంగా భావించి ఓపిక సహనముతో తన విధులు నిర్వహిస్తూ అందరితో కలిసి మెలిసి ఉంటూ అధికారుల మన్ననలు పొందిన వ్యక్తి ఎస్ కే కరీం అని అటువంటి వ్యక్తి ఆకస్మిక మరణం పొంది మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో యూనిట్ అధికారుల సమక్షంలో ఐటిడిఏ కార్యాలయంలో సహాయ లెక్కల అధికారిగా పనిచేయుచున్న ఎస్.కె. కరీం అనారోగ్యముతో తన స్వగృహంలో వైద్య సేవలు పొందుతూ శనివారం నాడు ఆకస్మికంగా పరమపదించడంతో ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో దాదాపు 28 సంవత్సరాలుగా గిరిజనుల కోసం తన వంతు సేవలు అందించాడని, 18 సంవత్సరాలు సర్వీస్ ఐఏఎస్‌ల దగ్గర సీసీగా పనిచేసి అధికారుల మన్ననలు పొందాడని అన్నారు. అటువంటి వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ ద్వారా ప్రభుత్వపరంగా అతనికి రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య యూనిట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం మండల పరిధిలోని కళ్యాణి లక్ష్మి ్మ , షాదీ ముబారక్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం ఉదయం 10:30 గంటలకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో



తెలియజేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, కావున కళ్యాణ లక్ష్మి ్మ , షాది ముబారక్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# పర్ణశాలలో వైభవంగా రామయ్య కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల క్షేత్రంలో సోమవారం శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకుని వచ్చి అర్చక స్వాములు ఆసీనులు చేశారు. కళ్యాణ తంతులో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో





కళ్యాణతంతు ముగిసింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్చార్జి బి.వాసు, అర్చకులు రామభద్రాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహ చార్యులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలి

**చర్ల ప్రభాతవార్త:** తేగడ సొసైటీ ఇసుక ర్యాంపుకు చేపట్టిన తాత్కాలిక



రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షుడు కంగాల అభి, ఆదివాసీ హక్కుల పరిరక్షణవేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర మాట్లాడుతూ ఇసుక ర్యాంపు లారీల కోసం నిర్మించే రోడ్డు వల్ల భవిష్యత్తులో తాలిపేరు నది గతితప్పే ప్రమాదముందని,దీని వల్ల అనేక గ్రామాలు ముంపునకు గురియ్యే పరిస్థితి ఉందన్నారు.ముందు చూపు లేకుండా ఇరిగేషన్ అధికారులు రోడ్డు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు .సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం సరికాదని మండిపడ్డారు.తక్షణమే ఇరిగేషన్ అధికారులు అనుమతులను పునః పరిశీలించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాక నర్సింహారావు, పాయల కన్నారావు, సోడి ముద్దరాజు, కణితి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. తెల్లం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామానికి చెందిన చల్లపల్లి వంశీ ఇటీవల కాలంలో అనారోగ్యంకు గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, స్థానిక ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు సిఫారసుతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రూ.60 వేలు మంజూరు కాగా ఆ చెక్కును సోమవారం భద్రాచలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు( శివాజీ),కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు కొమ్ము రంజిత్ కుమార్, మోతుకూరి



శ్రీకాంత్, వెంకన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసితో యాజమాన్యం స్ట్రక్చర్ కమిటీకమిటీ సమావేశం

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 10 ప్రభాతవార్త:

150 మస్టర్ల ఆబ్సెంటిజం సర్క్యులర్ పై ఎలాంటి ఒత్తిడి కార్మికులపై లేకుండా గత పాత విధానాన్నే కొనసాగించలి అని కోరిన గుర్తింపు సంఘం సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని యాజమాన్యం తెలిపింది. అదేవిధంగా సొంత ఇంటి పథకాన్ని అమలుపరచుటకు ఏర్పాటైన అధికారిక కమిటీలో యూనియన్ మెంబర్స్ ను కూడా తీసుకొని విధివిధానాలు నిర్ణయించి త్వరగా సమస్యను పరిష్కరించుటకు ఒప్పుకున్నారు. హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయినందున త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారు. అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని తెలియజేశారు. బదిలీ వర్కర్లుగా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరూ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేనిగా నియమించబడతారు. అదేవిధంగా పెరిక్స్ (అలవెన్స్) లపై పడే ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారు,మరియ మెడికల్ బోర్డును యధాతథంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారు. జే ఎం ఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు తి1 గ్రేడ్ వారికే కాకుండా ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ని1 గ్రేడ్ ఇచ్చుటకు ఒప్పుకున్నారు. డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చ్ లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారము మార్చుటకు నిర్ణయం జరిగింది,అదేవిధంగామారుపేర్ల విషయమై ఒక్కొక్క కేసును



విడివిడిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు 9 మందికి రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ని1 గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారు. అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డ్ లు మరియు లాకర్స్ ఏర్పాటు చేయుటకు సర్క్యులర్ జారీ చేస్తారు. అదేవిధంగా 1000 లోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ అయిన 2016 రూపాయలను ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు , ఇతర డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుమల రావు, సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కే సారయ్య, కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కార్యదర్శులు అక్బర్ అలీ వంగ వెంకట్ పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలి

**- ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:

స్థానిక బస్టాండ్ ఏరియాలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ... 5వ షెడ్యూల్ ప్రాంతం, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని జీవో నెంబర్.3 ను పునరుద్ధరించాలి ఐదవ షెడ్యూల్ ప్రాంతం పరిరక్షణ సర్వ అధికారాలు గవర్నర్,రాష్ట్రపతికి ఉన్నాయని ఏజెన్సీ ప్రాంత గిరిజనుల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా సుప్రీంకోర్టు జీవో నెంబర్ 3ని రద్దు చేయడం వల్ల ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగ స్థానిక గిరిజన యువత వేల ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల ప్రభావం పెరిగి గిరిజన తెగలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకొని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ నీ సమావేశపరిచి జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు చొరవ తీసుకొని గవర్నర్ గారు



ఈ జీవో కోసం ఆర్డినెన్స్ జారీ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని అందుకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఐదవ షెడ్యూల్లో గిరిజనులకు ఉన్న ప్రత్యేక హక్కులను పరిరక్షి ంచి ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో గిరిజనులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూగులోతు మోహన్ నాయక్,భూక్య హరిలాల్, గూగులోత్ నాగ, బోడ

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్‌ల నిర్వహణ

రుద్రంపూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నాము అని ఇందులో భాగముగా



కొత్తగూడెం ఏరియాలో ఈనెల 14వ తేదీన డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం జరుగుతుంది. సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మహనీయుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివి..

**- రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:



మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆయన విద్యావ్యవస్థకు చేసిన కృషిని గుర్తు చేసుకోవడానికి 2008 లో కేంద్ర విద్యా శాఖ ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించిందని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. స్వాతంత్ర భారతదేశం యొక్క తొలి విద్యాశాఖ మంత్రి అయినా అబుల్ కలాం ఆజాద్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో ముఖ్య పాత్ర పోషించారని, రచయితగ అనేక పుస్తకాలు రాశారని విద్యాశాఖ విధానాన్ని మంచి రూపకల్పన కల్పించారని స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర వహించారని ఆ మహానీయుడు 1888 వ సంవత్సరం నవంబర్ 11వ తేదీన సౌదీ అరేబియా లోని మక్కా ప్రాంతంలో జన్మించి భారత దేశానికి అనేక సేవలు అందించారని ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యా దినోత్సవం ప్రతి ఒక్కరు జరుపుకోవాలని కోరారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు...

**రుద్రంపూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:** కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, గౌతంపూర్ రామాలయం నందు, శివాలయంలో కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా శివాలయం లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గౌతంపూర్ నందు మహిళలు, అభిషేక, కార్యక్రమం, ఎంతో భక్తిశ్రేధాలాతో చేసారు. శివాలయం నందు కమిటీ సభ్యులు భక్తుల కోసం ఏర్పాట్లు చేసారు.








**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మహాకవి అందెశ్రీ మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 10 ప్రభాతవార్త:



మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళులర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... "తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ అని, ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు" అని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఉన్నారు.

# పాఠశాలలో వాటర్ ట్యాంక్ ప్రారంభం...

చుంచుపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:



తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాతలు డాక్టర్ అబ్బూరి సత్యనారాయణ హైదరాబాద్, తాళ్లూరి మధుబాబు ఆర్థిక సహకారంతో పాఠశాల ప్రాంగణంలో వాటర్ ట్యాంక్, హ్యాండ్ వాష్ ఛాంబర్ ను నిర్మిచారు. మండల విద్యాశాఖ అధికారి భానోత్ బాలాజీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ భానోత్ బాలాజీ, వాసిరెడ్డి మురళి, నీరజలు మాట్లాడుతూ... తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఒక తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కే దక్కుతుందని గతంలో ఈ పాఠశాలకు అసోసియేషన్ చేసిన సహాయ సహకారాలను గుర్తు చేశారు అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత 14 సంవత్సరాలుగా విద్యానగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో పలు సహాయక కార్యక్రమాలు చేపట్టామని , దానిలో భాగంగానే గత సహాయ సహకారాలను దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నజియా విద్యార్థిని విద్యార్థులకు భోజన సమయంలో ప్లేట్లు కడగడానికి చిన్నారులకు పాఠశాల ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ , హ్యాండ్ వాష్ ఛాంబర్ ఆవశ్యకతను తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు దృష్టికి తీసుకురాగా స్పందించిన దాతల సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ , కార్యదర్శి సురేష్, జాయింట్ సెక్రెటరీ ఎన్ కామేశ్వరరావు, గ్రామ పెద్దలు శ్రీనివాసరెడ్డి , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి హాట్ స్పాట్స్‌ను తరచుగా తనిఖీ చేయాలి

- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పాల్వంచ క్రైమ్, నవంబర్ 10 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి , సిబ్బంది పాల్గొన్నారు.




## మక్క కొనుగోలు కేంద్రం ప్రారంభం...

లక్ష్మీ దేవిపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:



కొత్తగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ దేవి పల్లి లో ఉన్న ఏఎంసి మార్కెట్ యార్డ్ నందు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మండే వీరహనుమంత రావు మాట్లాడుతూ... మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర కింటాకు రూ.2400 చొప్పున ఇస్తుందని ఇట్టి అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నను తీసుకొచ్చే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈఓ ద్వారా సాగు ధ్రువీకరణ పత్రం జిరాక్స్, బ్యాంకు పుస్తకం , భూమికి సంబంధించిన వివరాలను జిరాక్స్ లు తీసుకురావాలని తెలియజేశారు. అలాగే కచ్చితంగా నాణ్యత ప్రమాద ప్రమాణాలను పాటించి ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను పొందాలని తెలియజేశారు అలాగే రైతులెవరు దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ధర పొందాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్నాధరావు, మార్కెట్ కమిటీ సెక్రటరీ, సంఘం సెక్రటరీ నడికట్టు వెంకట రమణ రెడ్డి , సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, తిట్ల విజయ కుమారి, కంటెం సత్యనారాయణ, రైతు నాయకులు, రైతులు, హమాలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్యంలో ధవళకు రాష్ట్ర స్థాయి రెండవ బహుమతి



లక్ష్మీ దేవిపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త: ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళోత్సవ పోటీలలో త్రివేణి పాఠశాల విద్యార్థిని ధవళ తన అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి సాధించింది. ఈ విజయంపై త్రివేణి స్కూల్ డైరెక్టర్ జి. జగదీష్, సి.ఆర్.ఓ మురళి కృష్ణ.కె, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, క్యాంపస్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ ధవళను అభినందించారు. ఆమె కృషి, ప్రతిభ, నృత్యంపై చూపిన అంకితభావాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. రాజేంద్రనగర్‌లో జరిగిన ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ధవళ సాధించిన విజయం త్రివేణి పాఠశాలకి గర్వకారణమైంది.

## సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

- బెండాలపాడు గ్రామంలో విస్తృత ప్రచారం



చండ్రుగొండ ప్రభాతవార్త : చండ్రుగొండ మండలం బెండాలపాడు లో.. శత జయంతి ఉత్సవాల సందర్భంగా 100ఏళ్ల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సోమవారం బెండాలపాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం కోసం విరాళాలు సేకరిస్తు ప్రచారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, చండ్రుగొండ సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొర్రా కేశవరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జడ శ్రీను. బెండాలపాడు శాఖ కార్యదర్శి కుర్సం రాములు, కుంజ నాగేశ్వరరావు, నారాయణ, వర్స రాములు, కుంజ నరేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

- మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి

ఆళ్లపల్లి 10 నవంబర్ ప్రభాతవార్త: స్థలాలు లేనటువంటి వారు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు ఒకే ఇంట్లోనే నాలుగు ఐదు కుటుంబాలుగా జీవిస్తున్నటువంటివారికి స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కి మెమోరాండం ఇచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరుపేద కుటుంబాలు ఆదివాసి ప్రజలు అనేక ఇబ్బందులు ఇండ్లు లేక ఇంటి స్థలం లేక ఒక ఇంట్లో నాలుగైదు కుటుంబాలు జీవిస్తూ జీవనం సాగిస్తున్నటు వారి అవస్థలు వర్ణాతీతమని గత కొన్ని దశాబ్దాలుగా వారికి సొంత ఇంటి కల నెరవేరడం లేదని ఆవేదం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయిస్తానని ఇల్లు లేనటువంటి వారికి ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు తప్ప పేదల కలలు ఇంతవరకు నెరవేరలేదని వారన్నారు. మండల కేంద్రంలో 12 గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి గ్రామాలలో అనేక కుటుంబాలకు సొంత ఇంటి స్థలం లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలంలో ఇరుకు గదులలో ఉండలేక ఎండాకాలం వేడికి తట్టుకోలేక అల్లాడిపోతున్నారని అంతేగాక కుటుంబ సభ్యులంతా ఒకే ఇంట్లో నివసించడం వలన వారి గోప్యతకు భంగం వాటిల్లడమే కాకుండా వారి పిల్లల చదువులకు ఆటంకం కలుగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారని అన్నారు. ప్రభుత్వం పేదల పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించి తక్షణమే నిరుపేదలకు తక్షణమే ఇంటి స్థలం కేటాయించాలని వారి కలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శంకర్ బాబు కొమరం నరసింహారావు ఊకే కిషోర్ బాబు ఊకే భద్రం పూసం ప్రసాద్ నాగేష్ రఘుపతి రామకృష్ణ బొమ్మల కనకరాజు వాసం రమేష్ జరా భాస్కర్ మొగిలిపల్లి సైదులు యువత పాల్గొన్నారు.



## లోతు వాగు లో ఉల్లాస్ కేంద్రం ప్రారంభం

- పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

లక్ష్మీ దేవిపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:



లక్ష్మీ దేవి పల్లి మండలం లోని లోతు వాగు గ్రామంలో జరిగిన అమ్మకు అక్షరమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ... మహిళలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, తెలుగు చదవడం రాయడం, చిన్నచిన్న లెక్కలనైనా చేయగలగటం వంటివి తెలిస్తే, రోజువారి దైనందిన జీవితంలో, వారి అభివృద్ధికి చదువు ఎంతగానో తోడ్పడుతుందని, కాబట్టి ప్రతి వయోజన మహిళా చదువుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని 23 మండలాలలో ఈ కార్యక్రమం ఈరోజు లాంఛనంగా ప్రారంభమైందని అన్నారు. జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 38,000 మంది నిరక్షరాస్యులయిన మహిళలను గుర్తించామని, ప్రతి పదిమంది నిరక్షరాస్యుల కొరకు ఒక వాలంటీర్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, వారికి అనుకూలమైన సమయంలో విద్యా బోధన జరిగేలా, ఈ నిరంతర విద్యా కేంద్రాలను ప్రతిరోజు నడిపే విధంగా మండలాధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్. కె. సైదులు మాట్లాడుతూ...ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా, అమ్మకు అక్షరమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు ఈరోజు నుంచి ప్రతి కేంద్రంలో నిరక్షరాస్యులైన మహిళలకు విద్యను అందిస్తారని, దీని కొరకు అక్షర వికాసం అనే పుస్తకాలను అందరికీ అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, ఎంపీడీఓ, ఎంఈవో కృష్ణయ్య, ఉల్లాస్ కోఆర్డినేటర్ హీరాలాల్, ఆవాస ప్రాంతంలోని నిరక్షరాస్యులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలకు అంతరాయం జరగొద్దు..

- పత్తి వ్యాపారులకు ఎస్ఐ రవి సూచన

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 10: పత్తి మార్కెట్ సమీపంలో రాకపోకలకు అంతరాయం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పత్తి వ్యాపారులకు జూలూరుపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి సూచించారు. సోమవారం ఉదయం పత్తి కొనుగోళ్ల ప్రాంతాన్ని ఎస్ఐ సందర్శించారు. ప్రధాన రాష్ట్రీయ రహదారి పక్కనే పత్తి మార్కెట్ ఉందని, రహదారిపై వాహనాల రాకపోకలు నిరంతరం ఎక్కువగా ఉంటాయనే విషయాన్ని గమనించాలని కోరారు. మార్కెట్ వద్ద పత్తిని అమ్ముకునేందుకు ఉదయాన్నే దూర ప్రాంతాల నుంచి రైతులు ఎక్కువ మంది వాహనాల్లో తమ పత్తిని తీసుకొస్తారని, దీనివలన ఒక్కోసారి రోడ్డుపై ఇబ్బంది ఏర్పడే పరిస్థితి వస్తుందన్నారు. దీన్ని ముందుగానే గమనించి వ్యాపారులు కూడా ప్రధాన రహదారి పక్కన పత్తిలోడుతో ఉన్న వాహనాలను నిలపకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని వ్యాపారులకు ఎస్ఐ సూచించారు.

# ఎరువులు - పురుగుమందుల విక్రయాల్లో పారదర్శకత అవసరం

- చట్టాల ప్రకారం వ్యవహరించాలి: సహాయ వ్యవసాయ సంచాలకుడు విజయచంద్ర
- పిఓఎస్ ద్వారా మాత్రమే అమ్మకాలు
- స్టాక్ రిజిస్టర్లను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలి
- యాసంగి సీజన్‌లో యూరియా సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు



**ముదిగొండ ప్రభాతవార్త :**

ముదిగొండ రైతు వేదికలో సోమవారం జరిగిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్లు మరియు సొసైటీల సీఈఓల సమీక్ష సమావేశాన్ని మధిర సహాయ వ్యవసాయ సంచాలకుడు విజయచంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయాల్లో ప్రతి డీలరు చట్టాలకు లోబడి పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ఎరువులను పిఓఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని, ప్రతిరోజూ జరిగిన అమ్మకాలను అదే రోజున స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. లైసెన్సులకు సంబంధించిన ఓఫామ్‌లు, పీసీలను నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని, స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని సూచించారు. అలాగే ప్రతి డీలరు లైసెన్సులను తమ షాపుల్లో స్పష్టంగా ప్రదర్శించాలి, నేమ్‌బోర్డులను పెయింట్‌తో సరిగా రాయించి ఉండాలని ఆదేశించారు. రాబోయే యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా సరఫరా విస్తీర్ణానికి అనుగుణంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ముదిగొండ వ్యవసాయ అధికారి సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి మోనికతో పాటు పలు డీలర్లు పాల్గొన్నారు.




## క్విజ్. వ్యాసరచన. వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలోనే ఉన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీ-ఎస్‌ఏటీ, టీఎస్ జీహెచ్‌ఎంఏ ఆధ్వర్యంలో మండల స్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ దామాల పుల్లయ్య సోమవారం బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జిహెచ్‌ఎంఏ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొనకండ్ల భాగ్యలక్ష్మి శ్రీ, దాసరి సునీల్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సువర్ణాపురం విద్యార్థుల చదువుకే ఇబ్బందులు

- బడి చేరేందుకు అష్టకష్టాలు
- మైళ్ళ దూరం నడిసి అలసిపోతున్న విద్యార్థులు
- విద్యార్థుల ఇబ్బందులపై అధికారులు స్పందించాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి



**ముదిగొండ ప్రభాతవార్త :**

ముదిగొండ మండలంలోని సువర్ణపురం గ్రామానికి చెందిన 20 మంది విద్యార్థులు ప్రతి రోజు ముదిగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాలినడకన ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నారు. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సమయం ఉదయం 9:30 గంటలకు ఉండగా, రవాణా లేమితో విద్యార్థులు ఉదయం 7 గంటలకే బయల్దేరి, బైకుల లిఫ్ట్ కోసం రోడ్ల పక్కన బారులు తీరుతున్నారు. ఇది వారికీ ప్రతిరోజూ నరకయాతనగా మారింది. ముదిగొండ-సువర్ణపురం మధ్యలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా గ్రామం నుండి పాఠశాలకు దూరం మరింత పెరిగింది. ఫలితంగా, విద్యార్థులు ప్రతిరోజూ బడి చేరేందుకు గంటల తరబడి కాలినడకన ప్రయాణించాల్సి వస్తోంది. మా పిల్లల ఇబ్బందులను నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులు, కోరుతున్నారు.



## సమీకృత మార్కెట్లోనాన్ వెజ్ షాపుల ప్రారంభం

**మధిర నవంబర్ 10 ప్రభాతవార్త:** మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను సోమవారం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటి బండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఎంతోకాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా షాపుల యజమానులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న మాకు ..మల్లు భట్టి విక్రమార్క శాశ్వత పరిష్కారం చూపారని ఆయనకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం: ఏఎంసీ చైర్మన్



**మధిర నవంబర్ 10 ప్రభాతవార్త :**

మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో రైతుల పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ యార్డ్ పరిధిలో మూడు మండలాల్లో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు కావలసిన సామాగ్రి ప్యాడి క్లీనర్, పట్టాలు, కాటాలు, మ్యాయచర్ (తేమశాతం) మెషిన్ లు పి ఎ సి ఎస్ సీఈఓ లకు, డ్వాక్రా సంఘాలకు చైర్మన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినమని, అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రం ద్వారా పత్తిని నిర్ణయించిన మద్దతు ధర మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సెక్రటరీ చంద్రశేఖర్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన మిషన్ భగీరథ కార్మికులు



**మధిర నవంబర్ 10 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలోని మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలిసి సమస్యలను విన్నవించారు పెండింగ్లో ఉన్నటువంటి మూడు నెలల వేతనాలు చెల్లించాలని, లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఇతర సమస్యల పరిష్కరించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినట్లు నాయకులు తెలిపారు. మిషన్ భగీరథ ఈ ఈ తో సి ఈ మిషన్ భగీరథ తో చర్చించి పెండింగ్ లో ఉన్నటువంటి వేతనాలు చెల్లించాలని ఇతర సమస్యల పరిష్కరించే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు వారు తెలిపారు. అలాగే మిషన్ భగీరథ అధికారులు, కంపెనీ యాజమాన్యాలతో మిషన్ భగీరథ కార్మిక నాయకులతో సంయుక్త సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని సూచించారన్నారు. కార్యక్రమంలో సిఐటియు మిషన్ భగీరథ భగీరథ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అన్నం వెంకయ్య కార్యదర్శి పాప కంటి రాంబాబు ఐ ఎన్ టి యు సి నాయకులు అనుబోతు బాలకృష్ణ బి ఆర్ టి యు నాయకులు మద్దెల రవి శ్రీకాంత్ మరియు కార్మికుల పాల్గొన్నారు



## హై కేర్ హాస్పిటల్స్ చే క్రీడా సామగ్రి పంపిణీ..

**మధిర, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 12, 13 తేదీలలో మధిర టివిఎం పాఠశాలలో జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీబాల్స్‌తో పాటు విజేతలకు మెమెంటో ల ను స్థానిక హై కేర్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్-14, అండర్-17 బాల, బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని

# విజయవంతంగా ముగిసిన అండర్ 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

- బాలికల విభాగంలో ఖమ్మం జట్టు, బాలుర విభాగంలో విజేతలుగా హైదరాబాద్ జట్టులు నిలిచాయి
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం, పిఓ ఐటిడిఏ రాహుల్
- కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే
- విజయవంతంగా ముగిసిన అండర్ 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు





**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 10:**

అండర్ 17 రాష్ట్ర స్థాయి బాలుర,బాలికల కబడ్డీ పోటీలు సోమవారం విజయవంతంగా ముగిసాయి.పాఠశాల ఆటల సమైక్య ఆధ్వర్యంలో 69 వ అండర్ 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను గత మూడు రోజుల నుంచి మండల పరిధిలోని ఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.రాష్టంలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి 10 బాలుర జట్టులు,10 బాలికల జట్టులు ఈ కబడ్డీ పోటీలలో పాల్గొన్నాయి.మూడు రోజులు ఉత్కంఠ భరితంగా అట్టహాసంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో చివరి రోజు సోమవారం బాలికల జట్ల నుంచి ఖమ్మం జట్టు విజేతలు నల్గొండ జట్టు రన్నర్ గా నిలిచింది,అదేవిధంగా బాలుర జట్టుల నుంచి హైదరాబాద్ జట్టు విజేతగా నిలవగా రన్నర్ గా ఖమ్మం జట్టు నిలిచింది.పోటీల అనంతరం విజేతలైన ఖమ్మం బాలికల జట్టుకు హైదరాబాదు బాలుర జట్టులకు స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పి ఓ ఐటిడిఏ బి రాహుల్ బహుమతులను అందజేశారు.అనంతరం విజేతలుగా నిలిచిన జట్లకు క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పిఓ ఐటిడిఏ రాహుల్,కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ అండర్ 17 రాస్తాయి కబడ్డీ పోటీల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,మంత్రులు,జిల్లా కలెక్టర్ జీతీష్ వి పాటేల్సహకారంతో విజయవంతంగా ముగించడం జరిగిందని అన్నారు.ఐటిడిఏ పరిధిలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర జీతీష్ వి పటేల్,జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్‌లకు స్థానిక అన్ని శాఖల అధికారులు,స్థానిక గ్రామ ప్రజలు రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన క్రీడాకారులు వారి ప్రోత్సాహకులు సహకారం విలువైనదన్నారు. ముఖ్యంగా కార్యక్రమంలో భాగంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు వారి శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులకు వసతి సౌకర్యాలతో పాటు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందించిన కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులు కంది సుబ్బారెడ్డి,వారి కుమారుల సేవలు అభినందనీయమని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలంలో అండర్ 17 రాస్తాయి కబడ్డీ పోటీలు నిర్వహణకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర దేశ స్థాయిలో ఉత్తమ ప్రతిభను చాటేందుకు క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.గత మూడు రోజుల కబడ్డీ పోటీలు విజయవంతం జరగడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్,ఐ టి డి ఏ పి ఓ రాహుల్,జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ లకు అదేవిదంగా పంచాయతీ పోలీస్ రెవెన్యూ ఫారెస్ట్ విద్యుత్ వైద్య శాఖల సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా పోటీలకు హాజరైన విద్యార్థులకు శిక్షణ ఉపాధ్యాయులకు వసతి సౌకర్యాలతో పాటు మంచి భోజనం సదుపాయం అందించిన కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డికి వారి కుమారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి వారు ఎంచుకున్న రంగాల్లో ఉత్తమ ప్రతిభను చాటేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుదని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని క్రీడలలో ప్రథమ స్థానం పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సకాలను విద్యార్థులు యువత అందిపుచ్చుకొని మరింత ప్రతిభను చాటి తమ ప్రాంతానికి తల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన పినపాక మండలంలోని ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ లకు ఈ ప్రాంతం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్టంలో దేశంలోను తమ గ్రామమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా అండర్ 17 కబడ్డీ క్రీడల విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు నరేష్ తాసిల్దార్ గోపాలకృష్ణ ఎంపీడీవో సంకిర్త్ ఎంపీవో వెంకటేశ్వరరావు,మండల విద్యాధికారి నాగయ్య, విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాల్,ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం,గ్రామ పెద్దలు గంగిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంది జయ భారత రెడ్డి కంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు చదివితే కుటుంబాలు ఎంతో బాగుపడతాయి



- వారిని డిగ్రీ వరకు కచ్చితంగా చదివించాల్సిందే..
- పదిలో మంచి మార్కులతో పాస్ కావడమే లక్ష్యం..
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 10:**



అమ్మాయిలు చదివితే కుటుంబాలు ఎంతో బాగుపడతాయని, వారిని కచ్చితంగా డిగ్రీ వరకు చదివించాల్సిందేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత, ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. 9,10వ తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లలతో పాఠాలు చదివించారు. ఇంగ్లీష్ భాషలో విద్యార్థుల్లో ప్రగతిని పరిశీలించారు. డిజిటల్ విద్యా బోధన విధానాన్ని కూడా మానిటర్ పై చూపిస్తూ పిల్లలను ప్రశ్నించారు. వీటన్నింటికీ విద్యార్థులు సమాధానం చెప్పటంతో మీరు మంచిగా చెబుతున్నారు. ఇంకా బాగా నేర్చుకోవాలని వారిని అభినందించారు. వంటగది, ఆహార వస్తువులు నిల్వ చేసే గది, పిల్లలు భోజనశాల, నివాస గదులను పరిశీలించారు. కరెంటు, ఫ్యాన్లు, నీటి వసతిని కూడా పరిశీలించారు. వీటిల్లో కొన్ని మరమ్మత్తులు అవసరం ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తక్షణమే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా బాత్రూంలు, టాయిలెట్స్ గదులను కూడా పరిశీలించి శుభ్రంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే పాఠశాల పక్కనే మురికి నీరు నిల్వ ఉండటంతో ప్రత్యేక అధికారి పద్మజను ప్రశ్నించారు. ఇలా అపరిశుభ్రత ఉంటే ఎలా.. దోమలు ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటది.. దీన్ని మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి కదా అని అడిగారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజన సమయం కావడంతో పిల్లలతోపాటు ప్లేటు చేత పట్టుకుని కలెక్టర్ క్యూలో నిలబడ్డారు. ఆ తర్వాత పిల్లలతో కూర్చొని భోజనం చేస్తూ రోజువారి మెనూ అమలు తీరుపై ఆరా తీశారు. ప్రతిరోజు అన్నం ఎలా ఉంటుంది, కూరలు ఏం వడ్డిస్తున్నారు, కోడిగుడ్డు, ఫ్రూట్స్ ఇస్తున్నారా అంటూ పిల్లలను అడిగారు. అంతేకాకుండా పదవ తరగతి తర్వాత ఏం చదవాలి అనుకుంటున్నారు, భవిష్యత్తులో ఏం కావాలని ఆలోచన ఉంది, డాక్టర్ అవుతారా, లాయర్ అవుతారా, ఇంజనీర్ అవుతారా అంటూ పిల్లలతో సరదాగా మాట్లాడుతూ వారి ఆలోచనలను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఆడపిల్లలను చదివిస్తేనే కుటుంబాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. కస్తూరిబా విద్యాలయంలో పిల్లలందరూ పదవ తరగతిలో మంచి మార్కులు సాధించడమే లక్ష ్యమన్నారు. ఆడపిల్లలను కచ్చితంగా డిగ్రీ వరకు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఆ తర్వాతనే వారి పెళ్లి గురించి ఆలోచించాలని తమ అభిప్రాయం అన్నారు. కస్తూరిబా విద్యాలయాల్లో ఆడపిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యాలయంలో పిల్లలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా విద్యాలయానికి వచ్చే దారిలో సోలార్ వీధిలైట్ల కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అజయ్, ఎంపీఓ తులసిరాం, సూపరింటెండెంట్ రవి, ప్రత్యేక




## ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ ట్రోఫీ గెలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 10, ప్రభాతవార్త:**

ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు డబ్ల్యూ ఈఎస్ కె ఓ ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అండర్17 బాలుర కటా విభాగంలో టి. రోహిత్ బంగారు పతకాన్ని, ఎస్.కె. అద్నాన్ సిల్వర్ మెడల్, నవదీప్ బ్రాంజ్ మెడల్, అండర్14 విభాగంలో కె. కౌశిక్ గౌడ్, ఎస్.కె. ఉబైద్ సిల్వర్ మెడల్, బాలుర వైట్ బెల్టు విభాగంలో టి. మనోతేజ్ బంగారు పతకాన్ని అండర్12 బాలికల విభాగంలో ఎన్. భవిష బంగారు పతకాన్ని, ఆర్. దిషిత సిల్వర్ పతకాన్ని, బాలికల ఎల్లో బెల్టు విభాగంలో దేవ్న సిల్వర్ పతకాన్ని, వై. హస్మిత బ్రాంజ్ పతకాన్ని అండర్ 10 బాలుర విభాగంలో ఎన్. పృథ్విరాజ్ స్వర్ణ పతకాన్ని సాధించారు. స్టెమ్సార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్ షిప్ ట్రోఫిని కైవసం చేసుకొని ప్రముఖుల అభినందనలు పొందడం జరిగింది. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్లు కె.శ్రీధర్రావు, కృష్ణవేణి ట్రోఫి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షి.వి.ఆర్. మురళీమోహన్, కోచ్ ఎస్.కె. ఖాసీమ్ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విజేతలను అభినందించారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 10, ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు.నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 10, ప్రభాతవార్త:**



ప్రముఖ రచయిత , గాయకులు అందెశ్రీ మృతి పట్ల త్రివేణి యాజమాన్యం విద్యార్థులు దిగ్భ్రాంతిని తెలియజేశారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అంద ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఖిమాయమైపోతున్నదమ్మాఖి గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన ఖిజయ జయహే తెలంగాణఖిను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరధీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు , సి ఆర్ ఓ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

**- శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు**

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**- కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు**

**- గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి మహా పుష్పాభిషేకం**





**ఖమ్మం కల్చరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:**

శివునికి ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసమహోత్సవాలలో భాగంగా కార్తీక సోమవారం శివాలయాల్లో అభిషేకాలు జరిపారు.నగరంలోని శివాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాతాకీస్ రోడ్డులోని సీతారామచంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డీ ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరి పారు. కార్తీక మూడవ సోమవారం కావడంతో ఆలయా లు భక్తులతో కిటకిట్లాడై. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అత్యంత పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో . ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాన్ని చేరుకొని గుంటు మల్లేశ్వస్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. స్వామివారికి కన్నుల పండుగ గా మహా పుష్పాభిషేకాన్ని జరిపారు. పుష్ప అభిషేకానికి 12 క్వింటాల వివిధ రకాల పుష్పాలను సేకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించారు.రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక కార్తీక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఈవో రామకోటేశ్వరావు ,తోటకూరి వెంకటేశ్వర్లు, పూజారులు దాములూరి వీరభద్రం,దాములూరి క్రిష్ణశర్మ భక్త బృందం అధ్యక్షులు మదన్మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవానికి వనమా వాసు కృషి

**- పార్టీని ముందుకు నడిపించే దిశగా విరాళం అందించిన ఖమ్మం జిల్లా టీడీపీ నేత**

**రఘునాథపాలెం నవంబర్ 10 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు వనమా వాసు సోమవారం హైదరాబాద్ లో తెలుగుదేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పు బ్యూరో సభ్యులు రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశంపార్టీని అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని వాసు ను సూచించారు . ఈ సందర్భంగా వాసు పార్టీ ఆర్థిక అవసరాల కోసం తన వంతు సాయంగా పార్టీ ఫండ్ గా లక్ష రూపాయలు, స్వయంగా అందజేశారు, పార్టీ అభివృద్ధి తోడ్పాటు కి తెలంగాణ రాష్ట్ర టిడిపి క్యాడర్ నడుం బిగించాలని హితవు పలికారు.

## అయ్యప్పలకు అన్నదానం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10:**

మండల దీక్ష (41) రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో అయ్యప్ప, దుర్గామాత, శివ మాలలు ధరించిన స్వాములకు (భిక్ష) అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని మణుగూరు ఏరియా కోల్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు అన్నారు. సోమవారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో గల రామాలయం పీఠం గురుస్వాములు పాటి వెంకటేశ్వర్లు, కొంగరా ఏడుకొండలు ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు కొండా మురళి కృష్ణ,మాధురి లత దంపతులు, వీకేఎం ప్రసాద్, స్రవంతి (అన్నంనేని ప్రసాద్) దంపతులు, అన్నంనేని రాజేశ్వరరావు, సరోజిని దంపతులు, పిండిగ రఘు వరన్, ప్రేమ లత దంపతులు మాలధరించిన 200 మంది స్వాములకు (భిక్ష) అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేటా కోల్ ట్రాన్స్ పోర్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాసంలో మాలలు ధరించిన స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి సన్మార్గంలో నడిచేలా చేస్తుందని గురుస్వాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం పీఠం, యాకయ్య గురుస్వామి శివాలయం పీఠం, తనుగుల శ్రీను గురుస్వామి పీఠం, లాలూ గురుస్వామి పీఠం, కళ్యాణ్ బాబు గురుస్వామి కనకదుర్గా మలేశ్వర భవాని పీఠం స్వాములు భిక్షలో పాల్గొన్నారు.




## అధ్వానంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయకు బీటీపీఎస్ కార్మిక సంఘం1535 నాయకులు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10:**

పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలంలోనిఎంపీ బంజర నుండి ఏడూళ్ల బయ్యారం వరకు ఉన్న ప్రధాన రహదారిని ని మరమ్మతు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాపు ఆఫీసులో కలిసి బీటీపీఎస్ కార్మిక సంఘం1535 నాయకులు కోరారు. అనంతరం కార్మిక సంఘం 1535 బిటిపిఎస్ రీజనల్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ లు ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేశారు. ప్రతి రోజు పాల్వంచ నుంచి బిటిపిఎస్ కు సుమారు 200 మంది ఉద్యోగులు బస్సుల్లో రాకపోకలు సాగిస్తారని చెప్పారు. అధ్వానంగా ఉన్న రోడ్లపై ప్రయాణించడం



వల్ల ప్రమాదాలు జరుగుతాయానే ఆందోళన లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే స్పందించి ఆర్ అండ్ బి ఈఈ తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రాచలం క్రాస్ రోడ్డు నుంచి దుగేనేపల్లి వరకు హామ్ రోడ్డు మంజూరు అయిందని చెప్పారు. జనవరి నుంచి కొత్త రోడ్డు నిర్మిస్తామని, అప్పుటి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డున మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏ.వెంకటేశ్వర్లు కే.జాన్ రెడ్డి,టీ. గోపి తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో పొలాలకు వెళ్లే బీటీ రోడ్ల పనులు ప్రారంభించాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవోను కలిసిన మాజీ ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10:**

మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే బీటీ రోడ్డును వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ను సోమవారం రైతులతో కలిసి వెళ్లి పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ తక్షణమే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఐటీడీఏ పీవో రాహుల్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో మణుగూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పోషం నరసింహారావు, మణుగూరు సీనియర్ వెంకన్న,ఎనిక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు

**- తాత్కాలికంగా తీరిన ఆదివాసుల కష్టాలు**

**అశ్వాపురం,ప్రభాతవార్త,నవంబర్ 10:** మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామం మనుబోతుల పాడు నకు ఎలకలగూడెం నుండి రహదారి సౌకర్యం సరిగా లేక ప్రజల ఇబ్బందులను గమనించి మానవత్వంతో మనుబోతుల పాడు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎలకలగూడెం మాజీ సర్పంచ్ కల్లేటి నరసింహారావు తన స్వంత ఖర్చులతో ధ్వంసమైన రహదారి కి మరమ్మతులు చేపించారు ఎలకలగూడెం నుండి మనుబోతులపాడు గ్రామం వరకు సుమారు 10 కిలోమీటర్ల వరకు దట్టమైన అడవి మధ్యగా రహదారి అంతా గుంతల మయంలో ఉంది.గతంలో ఈ రహదారి ప్రభుత్వం మంజూరు చేపించినప్పడికి ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేక మధ్యలో నిలిచిపోయినాయి. గత సంవత్సరం కొత్త చెరువు కట్ట మీద గుంతల మయంలో ఉన్నా రోడ్ కి ఈ మాజీ సర్పంచ్ తన సొంత డబ్బులతో గ్రావెల్




పోసి మానవత్వం చాటుకున్నారు. ఈ ఏడాది ఎలకలగూడెం నుండి మనుబోతులపాడు వరకు రహదారి మరమత్తుల కోసం 150 ట్రిప్పుల గ్రావెల్ మరియు రోడ్డుకు ఇరువైపుల చెత్తను తొలగించడానికి 6 రోజులపాటు పది కిలోమీటర్ల పొడవునా డోజర్ ట్రాక్టర్ ను తన స్వంత ఖర్చులతో ఏర్పాటుచేసి గ్రామ ప్రజల రహదారి కష్టాలు తీర్చిన మాజీ సర్పంచ్ కలేటి నరసింహారావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- సాదరంగా ఆహ్వానించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయం నందు కరకగూడెం మండలానికి చెందిన పది కుటుంబాలు మండల అధ్యక్షులు ఎగ్బాల్ హుస్సేన్ నేతృత్యంలో కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పినపాక శాసనసభ్యులు పాయం



వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో జాడి శ్రీను ,బరపాటి వెంకన్న, కోర్స ఆనంద్ ,మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న మెగా జాబ్ మేళా

**- మణుగూరులో జాబ్ మేళాను సక్సెస్ చేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**- సింగరేణి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**- మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10:**



మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు ఏరియాలో ఈ నెల 19 సింగరేణి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ప్రచార పోస్టర్ ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 19 బుధవారం రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ మణుగూరు ఏరియా నందు హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారన్నారు. పినపాక ఏజెన్సీ లోని నిరుద్యోగ యువతకు అద్భుతమైన అవకాశం అన్నారు. మణుగూరు ఏరియా లో నిర్వహించే జాబ్ మేళా లో సుమారు 4 వేల మంది కి పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పాయం కోరారు. ఇంత మంచి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ఆలోచన మేరకు సింగరేణి సీఎండీ ఎన్.బలరాం ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారని, ఇందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చేయనున్నట్లు తెలిపారు. ఇందులో అన్ని మండలాల్లోని ప్రభుత్వ అధికారులతో పాటు పోలీస్ అధికారులు భాగస్వాములను చేస్తున్నట్లు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఇందుకుగాను అర్హత లు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వయువత, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడును, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడారు. ఈ నెల 19న జరగనున్న మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పినపాక ఏజెన్సీ లోని గ్రామాల నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం అన్నారు. ముఖ్యంగా ఇంత చాలా చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఎస్వో టూ జీ ఎం బి. శ్రీనివాసచారి , ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం (సేఫ్టీ ) డి వెంకట రామారావు, డి జి ఎం (పర్సనల్) ఎస్ రమేష్, డి జి ఎం (సివిల్ )బి శివ ప్రసాద్, ఎంపిడివో ట్. శ్రీనివాసరావు, డీటీ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మణుగూరు మండల కాంగ్రెస్ అద్యక్షుడు పీరినాకి నవీన్, మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.



# బిజెపి ఓట్ చోరీ గురించి గడపగడపకు తెలియజేయాలి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, నవంబర్, 10 ప్రభాతవార్త :

బిజెపి ఓట్ చోరీ గురించి గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని మూడో వార్డులో ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ విపక్ష నేత రాహుల్ గాంధీ పక్కా సమాచారంతో ఓట్ చోరీని బహిర్గతం చేశారన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించే వరకు కార్యకర్తలందరూ కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కు నాగేశ్వరరావు, బానోత్ రాంబాబు, దొడ్డ డానియల్, యాదలపల్లి అనసూర్య, దమ్మలపాటి వెంకటేశ్వరరావు, సాంబమూర్తి, సూర్యం, జిల్లా శ్రీనివాస్, గందె సదానందం, జాఫర్,



సుదర్శన్ కోరి, వెంకన్న, నరేష్, మొహమ్మద్ ఇబ్రహీం , స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, నవంబర్,10 ప్రభాతవార్త :


పెద్దకర్మకు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై నివాళులర్పించారు. సోమవారం పట్టణంలోని స్టేషన్ బస్తీకి చెందిన బానోత్ రవి నాయక్ మాతృమూర్తి బానోతు సోనీ పెద్దకర్మకు ఎమ్మెల్యే హాజరై వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, మండల నాయకులు సత్యనారాయణ, నవీన్, చిన్న, శ్రీను, మేకల శ్యామ్, లక్ష్మణ్, పూనెం సురేందర్, రవి వర్మ, మల్లిపెద్ది కమలాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వరాష్ట్ర సాధనకు తన కలంతో ప్రజలను చైతన్య పరచిన అందెశ్రీ

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

ఇల్లందు, నవంబర్, 10 ప్రభాతవార్త :



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన కలంతో సమాజాన్ని మేల్కొల్పిన కవి యోధుడు. అందెశ్రీ అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. సోమవారం ప్రజాకవి అందెశ్రీ మృతి చెందిన సమాచారం తెలుసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించిన అందే శ్రీ సాయితీరంగంలో తనదైన ముద్ర వేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు ప్రజల్లో నూతన ఉత్సాహం, ఉత్తేజాన్ని నింపాయ్ అన్నారు. ఆయన మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. అదే శ్రీ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖవంతమైన సురక్షితమైన ప్రసవం

**- వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్**

టేకులపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం మండలంలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలలో సోమవారం గర్భిణీ స్త్రీలకు సంబంధించి సేవలు అందించబడినాయి. ఈ కార్యక్రమంలో కొత్త గర్భిణీ స్త్రీలను గుర్తించడం గర్భిణీ స్త్రీలందరికీ రక్తహీనత బీపీ షుగర్ వంటి పరీక్షలు చేయడం జరిగింది. ప్రమాదకరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగు సలహాలు సూచనలు తోపాటు పోషకాహార ఆవశ్యకతను గురించి వివరించి తీసుకోవాల్సిన మంచి పోషక ఆహారంపై అవగాహన కల్పించరు. సుఖప్రసవం కావడానికి కావలసిన ఇంటిదగ్గర చేసుకొనే ఎక్సర్ సైజ్ లను గర్భిణీ స్త్రీలకు నేర్పించరు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీకి లభించే సేవలపై అవగాహన కల్పించి. ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖవంతమైన



సురక్షి తమైన ప్రసవానికి కావాల్సిన అన్ని వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని అత్యవసరమైతే తప్ప అనవసరంగా పెద్దాపరేషన్ లు ( సిజేరియన్లు ) చేయరు కాబట్టి ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పు జరిగినట్లయితే ఆర్థికంగా శారీరకంగా లబ్ది పొందవచ్చని వైద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమాల్లో పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, నాగు బండి వెంకటేశ్వర్లు, పోరండ్ల శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు సత్యనారాయణపురం దర్గా సర్వసిద్ధం

ఇల్లందు రూరల్, నవంబర్, 10 ప్రభాతవార్త :

ఉర్సు ఉత్సవాలకు సత్యనారాయణపురంలోని హజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ ను స్వరంగ సుందరంగా ముస్తాబు చేశారు. సోమవారం మండల పరిధిలోని సత్యనారాయణపురంలోని 23వ హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల పోస్టర్ ను కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సత్యనారాయణపురం నాగుల్ మీద మోలాచాన్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 19, నవంబర్ సాయంత్రం 6 గంటలకు సందల్, 20 వ తేదీన ఉదయం 8 గంటలకు జులుస్ నెంబర్ టు బస్తి హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుండి బయలుదేరుతుంద అన్నారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు దావతే హజరత్ ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు సలామీ, అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు కవ్వాలి



ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఈ ఉర్సు ఉత్సవాలకు జిల్లా నుండి కాక ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ఆనవాయితీ గా వస్తుంద అన్నారు. రాష్ట్రంలో ఇల్లందులోని నెంబర్ టు బస్తి హజరత్ ఖాసీం దుల్హా దర్గా, సత్యనారాయణపురం హజరత్ నాగు ల్ మీరా మోలాచాన్ దర్గా షరీఫ్ లలో జరిగే ఉరుసు ఉత్సవాలు రాష్ట్రంలో ప్రథమ స్థానం సంపాదించాయన్నారు. ఇల్లందుకు గత గర్వకారణమైన ఉరుసు ఉత్సవాలు ప్రజలందరూ భాగస్వామిలై బొగ్గుట వైభవం, కీర్తిని మరింతగా నలుదిక్కుల చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# హమాలీ కూలిరెట్లు పెంచాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్య**

ఇల్లందు రూరల్, నవంబర్, 10 ప్రభాతవార్త :



హమాలీ కూలీరెట్లు పెంచాలని ఐఎఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్య అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏసీఎల్ ఎండి షర్ఫుద్దీన్ కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండల పరిధిలోని ముకుందాపురంలో ఉన్న హమాలీలకు కూలి రేట్లు పెంపుదల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని మూడు దఫాలుగా చర్చలు ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపారస్తులు ముందుకు రాలేదన్నారు. నవంబర్ 13 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. లేబర్ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసయ్య, లక్ష్మణ్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :

టేకులపల్లి మండల బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి మొక్కజొన్న కేంద్రాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మద్దతు ధర అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దళారుల చేతులో రైతులు ఏవరు మోసపోవద్దు. అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని మొక్కజొన్నకు 2400రూ“, వరికి 2389రూ“ వరికి బొనస్ గా 500రూ“ప్రభుత్వం అందిస్తుంది. దళారులు. కొంతమంది వారి సొంత ధర నిర్ణయించి రైతులు వద్ద కొనుగోలు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీల వారు దళారులతో కుమ్మకై సొంత ధరలు నిర్ణయించి రైతులను నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నట్లుగా నా దృష్టికి వచ్చింది. రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఏ దళారైన వ్యవహరిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతులుకు అవగాహన కల్పించి పంటను ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు అమ్మేందుకు సలహాలు సూచనలు, అవగాహన కల్పించాలి. స్థానిక రైతులతో ముచ్చటించి, వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు లక్కినేని సురేందర్, ఎంపీడీవో మల్లీశ్వరి, ఏవో అన్నపూర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, సీఈవో చారి, కాంగ్రెస్ నాయకులు గణేష్, సంజయ్, సర్దార్,



## యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:**

కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని మండల యాదవ సంఘ కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా నాయకులు కూరాకుల నాగభూషణం,



జంగా సత్యనారాయణ, కర్రీ వెంకటేశ్వర్లు ఉసిరి మొక్కకు పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్థానిక తహసీల్దార్



రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ స్థాయి చెస్ క్రీడాకారిణి కేశిబోయిన భవ్య శ్రీలక్ష్మి  మ్మను శాలువ కప్పి సన్మానించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మన ప్రాంత యువత విద్యతో పాటు క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలవాలని అన్నారు. యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజ సేవ, విద్యా ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో యాదవ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా నాయకులకు మండల నాయకులకు ప్రముఖులకు మండల యాదవ సంఘం ఘనంగా సన్మానించారు. పట్టణంలో యాదవ కమ్యునిటి భవనం నిర్మాణం కోసం స్థల ఏర్పాటుకు త్వరలోనే కృషిచేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆల నాగేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, ఆలా సత్యనారాయణ, పేరం నాగబాబు యాదవ్, వేముల నాగేశ్వరావు, రాచూరి సత్యనారాయణ, వేల్పుల సత్యనారాయణ, గంగరాజు, జోనుబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో అందెశ్రీకి నివాళి

**అశ్వారావుపేట టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్రగీత రచయిత అందెశ్రీకి ఘన నివాళి అర్పించారు. అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని మండల విద్యాధికారి ప్రసాదరావు అన్నారు. జయజయహే తెలంగాణ అంటూ తెలంగాణ తల్లిని కీర్తిస్తూ వ్రాసిన గీతం తెలంగాణ ప్రజలందరి హృదయాలలో నిలిచిపోతుందని అన్నారు. మానవ విలువలు కనుమరుగవుతున్న తీరును వివరించిన పాట అందరికి కనువిప్పు కలిగించిందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, సిఆర్‌పిలు రామారావు, రాజు సోమరాజు, మల్లేశ్వరరావు, జ్యోతి కార్యాలయ సిబ్బంది మహబూబ్, రమేష్, ఐఇఆర్‌పిలు రామారావు, లక్ష్మి  మ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర సరిహద్దులో పోలీస్ నాకాబంది

### డ్రగ్స్‌పై యుద్ధంలో భాగంగా తనిఖీలు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:**

రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం నాకా బంది కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం, రవాణాపై నియంత్రణ చర్యల్లో భాగంగా తెల్లవారుజామున 4 గంటల నుండి 6 గంటల వరకు ఈ నాకాబందిలో వాహనాలను ఒక్కొక్కటిగా ఆపి పూర్తిస్థాయి తనిఖీలు చేశారు. ప్రతి వాహనంలోని ప్రయాణికుల వివరాలను సేకరించి, అనుమానాస్పద వస్తువులు ఉన్నాయేమో పరిశీలించారు. పోలీసులు ప్రధానంగా మత్తు పదార్థాల రవాణా, గంజాయి సరఫరా, నిషేదిత మందుల చలామణి





వంటి అంశాలపై దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఎస్సై యయాతి రాజు మాట్లాడుతూ "ప్రజల సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుంది. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను సేవించినా, రవాణా చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. యువత భవిష్యత్తు కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా, డ్రగ్స్ దందా లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే నేరాల నిర్మూలన సాధ్యమని పేర్కొన్నారు. ఈ నాకాబందీ కేవలం తనిఖీలకే పరిమితం కాదని ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం కూడా అని కావున ప్రతి ఒక్కరూ తమ కుటుంబం, సమాజం, పాఠశాలల్లో డ్రగ్స్ పై అవగాహన పెంచాలని, యువతను మత్తు పదార్థాల దారిలోకి వెళ్లకుండా అడ్డుకోవాలని వివరించారు. ప్రజలందరూ కూడా పోలీసులకు సహకరించి, డ్రగ్స్ రహిత దమ్మపేట సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు వీరే

**కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:**

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థు లు వివిధ పోటీల్లో గెలుపొంది విజేతలు గా నిలిచారు.జిల్లా స్థాయి పోటీలకు ఎం పిక య్యారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి షార్ట్ నెట్వర్క్, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వివిధ పోటీల ను నిర్వహించారు .క్విజ్ పోటీల్లో కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు.ఎంజేపల్లి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలి చారు. వ్యాసరచనలో ప్రథమ స్థానంలో ఎంజేప ల్లి విద్యార్థి జే. హర్షవర్ధన్,కామేపల్లి విద్యార్థిని టి.సింధు ద్వితీయ స్థానంలో, వక్తృత్వ పోటీలలో బాసిత్ నగర్ విద్యార్థిని సౌజన్య ప్రథమ స్థానం, కామేపల్లికి చెందిన ఎం.పల్లవి ద్వితీయ స్థానం,ఎం జె పల్లి కి చెందిన సాయి పవన్ తృతీయ స్థానంలో నిలిచారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వారిని ఎంఈఓ గుగులోత్ వెంకట్, కామేపల్లి హై స్కూల్ హెచ్ఎం శైల అభినందించారు.ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఆయా పోటీల విజయ వంతానికి విశేషంగా కృషి చేసినందుకు వారిని సైతం అభినందించడం జరిగింది






## ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీకి జోహార్లు...

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

తెలంగాణా రాష్ట్ర గీత రచయిత, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణా పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. అందెశ్రీకి జోహార్లు అర్పించింది. ఆయన కుటుంబానికి, తోటి ప్రజా వాగ్గేయకారులకు



సంతాపం తెలియజేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్ల పూడి రాము మాట్లాడుతూ అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ఆసువు ప్రజా గేయ రచయిత. ప్రజా పాటకు ఒక ప్రతినిధి.దిక్కార కవి. పాటను ప్రభువుల మెప్పుకు అప్పగించనీ కవి. పేదరికం భరించిన ప్రజా పాటకు చిరునామాగా నిలిచిన కవి,అరుదైన పాటగాడు. మాయమై పోతున్న మనిషిని పట్టుక రావాలని తపించిన వాడు. కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా అని తాత్వికతను చాటిన వాడు, తెలంగాణా మట్టి పరిమాలాలను, పోరాట గాథలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి.శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజల గీతాకారుడు అందెశ్రీకి జోహార్లు తెలియజేశారు.

## పోలీసుల సమక్షంలో వాహన తనిఖీలు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా దమ్మపేట పోలీస్



స్టేషన్ పరిధిలోని అచ్చుతాపురం ,మందలపల్లి ప్రధాన రహదారిపై వాహన తనిఖీల కార్యక్రమాన్ని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నేతృత్వంలో చేపట్టారు. మండలంలో ప్రజలు మత్తు పదార్థాలు సేవించిన ,రవాణా చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మండలన్నీ డ్రగ్స్ రహిత సమాజా ఏర్పాటు కోసం అందరూ తమ వంతు కృషి చేయాలని  తెలిపారు. కార్యక్రమంలో అదనపపు ఎస్సైలు బాలస్వామి, రాఘవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిష్ వాస్ యాప్‌తో ఆధునిక సాంకేతిక వ్యవసాయం

**దమ్మపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:**

ఆధునిక సాంకేతిక వ్యవసాయానికి దోహదపడే క్రిష్ వాస్ యాప్‌ఐ రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్ వాస్ ఎఐ ద్వారా చీడపీడలు, తెగుళ్ళు, పోషకలోపాలు ముందుగా గుర్తించి సమస్య జఠిలం కాకుండా సమస్యను ముందుగానే నివారించుకోవడం వలన రైతులకు తక్కువ ఖర్చుతో లబ్దిపొందవచ్చున్నారు. ఈ క్రమంలో ఈనెల 12న మల్లారం



రైతువేదికలో, 13న దమ్మపేట రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు హాజరౌతారని కావున ఆయా గ్రామాల క్రిస్ వాస్ వాలెంటీర్‌లు రైతులకు ముందుగా తెలియపరిచి అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల..ఎన్నికలపై సందిగ్ధం.

**ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిలకడ లేని వైఖరి.**

**ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి.**

*ఏన్కూరు,నవంబర్ 10, ప్రభాతవార్త*



:తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలపై అస్పష్టత నెలకొని నెలలు గడుస్తుండగా.. ఇప్పుడు పరిస్థితి నిర్ణయాత్మక దశకు చేరింది.గ్రామీణ అభివృద్ధి నిలిచిపోవడం..కేం ద్ర నిధులు నిలువరించబడడం..రెండు సంవత్స రాలుగా స్థానిక సంస్థలు పనిచేయక పోవడం..అన్నీ కలిసి ప్రజల్లో అసహనాన్ని పెంచుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం త్వర లో ఎన్నికలు నిర్వహించాల్సి ందే నన్న ఒత్తిడి పెరుగుతుంది.స్థానిక ఎన్నికల నిర్వహ ణలో కీలకమైన అంశము..రిజర్వేషన్ల పునర్విభజన..బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదించిన 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగ పరిమితిని అతిక్రమించిందని హైకోర్టు స్ప ష్టం చేసిన నేపథ్యంలో..ప్రభుత్వం మరోసారి 50 శాతం మొత్తం రిజర్వేషన్ పరిమితి లోనే ఎన్నికలు నిర్వహించే దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.హైకోర్టు.. ప్రభుత్వం నుండి స్పష్టమైన ఎన్నికల షెడ్యూలు అడిగినప్పటికీ ప్రభుత్వం నవంబర్ 24 వరకు గడువు కోరడం రాజకీయ వర్గాలలో చర్చ నియాంశ మైంది.ఈ నేపథ్యంలో నవంబ ర్ 12వ తేదీ జరగనున్న క్యాబినెట్ సమావేశం అసాధారణ ప్రాధాన్యతను సంతరిం చుకుంది.ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ పై..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.గతంలో అ మలు చేసిన విధంగానే మొత్తం రిజర్వేషన్లు 50 శాతంకు పరిమతిని చేసి..పార్టీ పర ముగా బీసీలకు న్యాయ పరంగా ఆమోద యోగ్యమైన రీతిలో రిజర్వేషన్లు కేటాయి ంచి ఎన్నికల బాట



పట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.ఇక గ్రామాలలో అభివృద్ధి పనులు ఆగిపోవడం..కేంద్ర నిధుల నిలుపుదలతో గ్రామపంచాయతీల ఆ ర్థిక వ్యవస్థ దెబ్బ తినడం..ప్రజల్లో ప్రభుత్వంలో పెరుగుతున్న అసంతృప్తి..ఇవన్నీ క లిసి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి ఇక అవకాశం లేద న్న పరిస్థితి నెలకొల్పాయి.కాబట్టి 12వ తేదీ క్యాబినెట్ సమావేశం తర్వాత..స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉదృతంగా కనిపిస్తుంది.రాష్ట్ర రాజకీ యాలలో కీలక ప్రభావం చూపే ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అన్న ఆసక్తి రాజకీయ వర్గాల తో పాటు.. ప్రజల్లో కూడా పెరుగుతుంది.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**13వ తేదీన కలెక్టరేట్ ముందు ప్రదర్శన ధర్నా**

*కారేపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 13వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగావై ప్రకాష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ప్రకృతి వైపరీత్యాలకు గత నెల చివరిలో మూడు రోజులపాటు కురిసిన భారీ మొంద తుఫానుకు దెబ్బతిన్న వరి పత్తి మిర్చి మొక్కజొన్న పంటలను సర్వే చేసి పంటల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన పంటలను తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. అన్ని మండల కేంద్రాలను సిసిఐ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని కోరారు. మధ్య దళారీల దోపిడీ అరికట్టాలని పంటల బీమా ఫజల్ బీమా పథకాలను అమలు చేయాలని పంటలను అన్ని విధాలుగా నష్టపరిచే కోతుల నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెగిపోయిన చెరువులు కుంటలు రోడ్లు చెక్ డ్యాములు వెంటనే మరమ్మత్తులు చేయాలని మరణించిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల నష్టం



తుఫాను సహాయక చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఈనెల 13న పై సమస్యల పై ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా ప్రదర్శన కార్యక్రమంలో రైతులు కూలీలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు అలెం గురవయ్య చంద్రయ్య సుగుణ వై జానకి సత్యనారాయణ చంద్రక్క గురువమ్మ కోరం గురవయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కుక్కలు,కోతుల బెడదను నివారించండి

*కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:*

గ్రామాల్లో కుక్కలు,కోతుల బెడదను నివా రించి వాటి నుండి ప్రజలను కాపాడేందు కు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడి వో జి.రవీందర్ కు సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో సోమవారం వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా సిపిఎం మాజీ మం డల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడు తూ గ్రామాలలో కుక్కలు బాగా పెరిగిపో తున్నాయి కుక్కల మూలంగా చిన్న పిల్ల లు,వృద్ధులు బజారుకు రావాలంటే భ యాందోళన గురవుతున్నారని కుక్కలకి గ్రామాలలో ఆహారాలు దొరక ఏది దొరికితే అది తింటున్నాయని రోడ్ల మీద ప్రయా ణించే వాహనదారులకు అనుకోకుండా అడ్డం వచ్చి కిందపడి కాలు చేతులు విర గొట్టుకుంటున్నారని అన్నారు.ఈ మధ్య కాలంలో గ్రామాల్లో కొంత మంది కుక్కలు అడ్డ వచ్చి ప్రాణాలు కోల్పోయిన సంఘట నలు అనేకం ఉన్నాయని కుక్కల వల్ల రానున్న రోజుల్లో ప్రమాదాలు ఎక్కువ అవు తున్నాయని ఆరోపించారు.కుక్కలతో పా టు కోతుల ఇబ్బందులు కూడా ఉన్నాయ ని చెప్పారు.ఈమధ్య కాలంలో డాక్టర్లు కుక్కల వల్ల రాబిస్ అనే వ్యాధి మనుషు లకు సోకే అవకాశం ఉందని సోకుతుం దని నివేదికరించి ఉన్నారని



అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునేట ట్లు లేదని ఆరోపించారు.ఇప్పటికైనా కుక్కలను,కోతులను నివారించే ప్రయత్నం చేసే ఆదేశాలను ప్రభుత్వాలు అధికారుల కు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల నాయకులు ఎస్ కె హుస్సే న్,రాయల సత్యనారాయణ, లావుడియా బావ్ సింగ్, శ్రీకాంత్, రామ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీకాంత్ ను సత్కరించిన మాజీ సర్పంచ్ లూసి

*కామేపపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి నూతన ఎస్సై పి.శ్రీకాంత్ ను ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్లూసి సోమవారం మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కలిశారు.ఈ సంద ర్భంగా శాలువా కప్పి సత్కరించారు.నూ తనంగా బాధ్యతలు చేపట్టినందుకు ఆ మె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## సక్కుబాయి భౌతిక కాయానికి నివాళులు

*కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:*

గోవింద్రాల బంజర కు చెందిన మాజీ ఎంపీటీసీ సునీత అ త్త,మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీ నారాయణ మాతృమూర్తి బొడ్డు స క్కుబాయి మృతి చెందారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, గింజల నరసింహారెడ్డి మృ తురాలి భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి సోమవారం ఘనంగా నివాళుల ర్పించారు. ఇన్నాళ్లు పెద్ద దిక్కుగా ఉ న్న ఆ కుటుంబానికి ఆమె లేని లోటు తీ ర్చలేనిదని విచ్చార వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాలోత్ బావ్ సింగ్,మాలోత్ సరి రాం నాయక్,మేకపోతుల మహేష్,సోమ నబోయిన మల్లికార్జున్,మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్, బాదావత్ నాగరాజు ,చల్ల మల్లయ్య, రాయబరపు కవి రాజు,ఆలోత్ లక్ పతి, వంగూరి శ్రీను,ఇమామ్,మోహ న్,వినోద్,రాజేష్, శంకర్ నాయక్ తదిత రులు పాల్గొన్నారు.




## ఏడు లక్షల 56 వేల పైగా చేప పిల్లల పంపిణీ

*కారేపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త*



జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండలం లో సోమవారం ఏడు లక్షల 56 వేల 375 చేప పిల్లలను సోమవారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మత్స్యకార సొసైటీ సభ్యులకు అందజేశారు. సింగరేణి మండలంలో 20 మత్స్యకార సొసైట ీలలో 17 సొసైటీలకు చేప పిల్లలను ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ జిల్లా మత్స్య శాఖ సిబ్బంది సరిత భాను ప్రసాద్ నవీన్ కుమార్ అందజేశారు. అయితే మూడు సొసైటీలకు మాత్రం రెండు మూడు రోజులలో చేప పిల్లల పంపిణీ జరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి ఏటా జులై, ఆగస్టు నెలల్లోనే చేప పిల్లల పంపిణీ ప్రక్రియ మొదలయ్యేది.ఈసారి మాత్రం మూడు నెలలు ఆలస్యమవడంతో మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. గతేడాది సైతం 50 శాతమే పంపిణీ చేయగా.. ఈసారి ఎలాగైనా మొత్తం పిల్లలను పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ ప్రక్రియ మూడు నెలలు ఆలస్యమైంది

## జోనల్ క్రీడల్లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులు



*కారేపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త :*

కారేపల్లి శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘీగ సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ,సోమవారం ముగిశాయి. ఈక్రీడల్లో గురుకుల విద్యార్థులు 30 మెడల్ సాధించి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. 30 మెడల్స్ లో గోల్డ్!!11, సిల్వర్!!14, బ్రాంజ్ మెడల్స్!!5 తమ విద్యార్థులు సాధించనట్లు తెలిపారు. అండర్!!17,19 విభాగాలలో అథెలిటిక్ ఓవరాల్ చాంపియన్ అండర్!!19లో అథెలిటిక్ వ్యక్తిగత చాంపీయన్, అండర్!!17 హ్యాండ్ బాల్ పోటీలో ప్రథమ, అండర్!!14 విభాగం చెస్ పోటీలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలి పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అభినందించారు.

## విత్తన మొక్కజొన్న మీద అవగాహన కార్యక్రమం

*వైరా రూరల్ నవంబర్ 10 (ప్రభాతవార్త )*



వైరా మండలం గరికపాడు, దాచాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వైరా డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్ రావు మరియు సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు పంపవలసిందిగా రైతులకు తెలియజేయడం జరిగింది. గన్నీ రమ్మీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సొసైటీ వారికి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజూఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు, సొసైటీ సీఈఓ అంజయ్య సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది రైతులు పాల్గొన్నారు. విత్తనమొక్కజొన్న మీద అవగాహనకార్యక్రమంఅదేవిధంగా గరికపాడు లింగన్నపాలెం గ్రామంలో విత్తన మొక్కుజొన్నవేసే రైతులకుఅగ్రిమెంటులేకుండాకంపెనీ వారు ఇచ్చే మొక్కజొన్నని వేయకూడదని సూచించారు. అగ్రిమెంటు ఉంటేనే మొక్కజొన్న వేసేలా రైతులకు తెలియచేశారు. రైతులకు నష్టం రాకుండా అగ్రిమెంట్ తీసుకొని విత్తన మొక్కజొన్న వేసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ మరియు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# సింగరేణి సంస్థ అభ్యున్నతికి పనిచేసే అధికారులకు ఘన సన్మానం...

**- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్..**

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:







సత్తుపల్లి సింగరేణిలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై ఎంవి నరసింహారావు బదిలీపై కొత్తగూడెం ఏరియా వీ.కే ఓసి ప్రాజెక్ట్ కు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగాఅదేవిధంగాఆయన స్థానంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సోమవారం పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కార్మిక వర్గంతో కలిసిమెలిసి ఉత్పత్తి , ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించినటువంటి అధికారి నరసింహారావు అని కొనియాడారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ప్రప్రదమంగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కీలకపాత్ర పోషించినటువంటి నరసింహారావు ని అభినందించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి సత్తుపల్లి కిష్టారంఓసికినిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 28 లక్షల ఉత్పత్తి , రవాణాకు ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సహాయ సహకారాలతో ఉత్పత్తి సాధనకు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అఫ్రోజ్ , రాజశేఖర్ ,గాదల రాజశేఖర్ , అవునురీ రాజేశ్వరరావు , సందిరి శ్రీనివాస్ ,సంపత్ , రాజశేఖర్, ఎం.డి అప్రోచ్ , హేమంత్ , మేడిపల్లి శ్రీనివాస్, రంగనేని శ్రీనాథ్ వామనమూర్తి , నజీర్ , గుడిపల్లి శ్రీనివాస్ , సుక్రు , కేడం కోటేశ్వర్ యాకూబ్ , బొక్క శ్రీనివాస్ , హమీద్ , బాజీ , సాహెబ్ , మాలోత్ శంకర్ , డి.ఎల్.ఆర్ కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించండి...

**- కలెక్టర్‌ను కలిసిన ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ...**

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులువేతనాలను ఈనెల 20 నాటికి బకాయిలు చెల్లించాలని లేనియెడల చలో విద్యాశాఖ కమిషన్ రేట్ 24న ముట్టడిస్తామని ఏఐటియుసి తెలంగాణ మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలవద్ద మధ్యాహ్న భోజన కార్మికులు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చే సందర్భంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి కార్మికుల సమస్యలనువివరిస్తూవారికిసోమవారంవినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత పది నెలలుగా రావలసిన కోడిగుడ్ల బిల్లులను 9, 10, తరగతిలో మెను చార్జీలు పెండింగ్ ఉన్నాయని అలాగే ఒకటి నుంచి 8 తరగతి వరకు ఇవ్వవలసిన మెనూ చార్జీలు మూడు నెలలుగా పెండింగ్ ఉన్నాయని అలాగే గౌరవ వేతనం ఆరు నెలలుగా పెండింగ్ ఉన్నాయని తక్షణమేఇవ్వాలని గత ప్రభుత్వంలో పెట్టిన అల్పాహారం బిల్లులను ఇప్పటివరకు చెల్లించలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈనెల 20లోచెల్లించినట్లయితే కార్మికులు అప్పుల నుంచి బయటపడతారనిఅన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదివేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని కాబట్టి పదివేల వేతనం తక్షణమే అమలు చేయాలని కోరారు. అలాగే వంట గ్యాస్, కోడిగుడ్లను,నిత్యవసర సరుకులను, ప్రభుత్వమే సరపర చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని, ఎస్ఐపిఎఫ్. పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని రామకృష్ణ కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు తాళ్లూరు లక్ష్మి ్మ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రహీమ్ మున్నిసా, జిల్లా ఉపాధ్యక్షురాలు ఖమ్మంపాటి వెంకటలక్ష్మి ్మ,జిల్లా కమిటీ సభ్యురాలు ఇజ్జగాని వెంకటమ్మ పారేపల్లి సత్యవతి పి సీత, సత్యవతి, కృష్ణవేణి, నాగలక్ష్మి ్మ, శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి...

**- యజమానులతో సీఐ సమావేశం...**



**సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త :** సత్తుపల్లి పట్టణంలో వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తున్నటువంటి యజమానులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి యజమానులను కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ (మెజర్స్) ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 ప్రకారం సోమవారం పోలీస్ స్టేషన్లో షాపింగ్ మాల్స్, హోటల్స్, రెస్టారెంట్స్, స్కూల్స్, కాలేజీ ల లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిసికెమెరాలు పెట్టాలనిఅ యాయజమానులను సీఐ శ్రీహరి కోరారు. అలాగే ట్రయల్ రూమ్స్, బాత్రూమ్ లలో ఏమైనా స్పై కెమెరాలు ఉన్నాయేమోనని ఆయా మాల్, హోటల్, ఇతర సంస్థల యజమానులు తనిఖీ చేసుకోవాలని, వారి సంస్థల కు అన్నీ వైపులా కనపడేలా కెమెరాలు ఉండాలని సమీక్ష సమావేశంలోయజమానులను సీఐ కోరారు. సమీక్ష సమావేశం అనంతరం వారికి సూచించినఅట్టి సూచనలను 15 రోజులలోగా అమలు చేయాలని యాజమాన్యా లకు నోటీసులు ఇవ్వటం జరిగిం దని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన పసుమర్తి



**కల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపురంలో పిట్టల శ్రీను దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తవడంతో గృహప్రవేశం చేస్తూ ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని ఆహ్వానించగా, ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో సత్తుపల్లి ఎమ్యెల్యే సూచనలు మేరకు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు హాజరై లబ్దిదారులకీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిట్టల శ్రీను దంపతులు ఎమ్మెల్యే చొరవ వల్ల మాకు స్థిరమైన నివాసం ఏర్పడిందని మేము ఎమ్మెల్యే రాగమయిదయానంద్ కి, గృహ నిర్మాణం మంత్రి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.




# జేవిఆర్, ఓసికి చేరిన రూ 4.51 కోట్ల విలువైన భారీ వాహనం...

**- టాటా హిటాచి షావెళ్లను ప్రారంభించిన ఓపెన్ కాస్ట్‌ల జిఎం డివిఎస్ రాజు**

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త :




సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని కి రూ 4.51 కోట్లవిలువైన భారీ యంత్రం చేరింది. జే వి ఆర్ ఓ సి బేస్ వర్క్ షాప్ నందు 4.51 కోట్ల రూపాయలు విలువ కలిగిన 6.5 క్యుబీక్ మీటర్ల సామర్థం కలిగిన టాటా హిటాచి షావల్ ను ముఖ్య అతిథిగా హాజరైన ఓపెన్ క్యాస్ట్ ల జనరల్ మేనేజర్ డి వి ఎస్ సూర్యనారాయణ రాజు సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కలసి ప్రారంభించడమైనది. అనంతరంప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో జనరల్ మేనేజర్ మాట్లాడుతు సింగరేణి లో 72 మిలియన్ టన్నుల బొగ్గు టార్గెట్ కు గాను, సింహభాగం బొగ్గు కేవలం సత్తుపల్లి నుండే ఉత్పత్తి అవుతుంది అని అన్నారు. ఇటువంటి షావల్స్ జె వి ఆర్ ఒ సి కి చాలా అవసరం అని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద సామర్థం కలిగిన యంత్రాలను వినియోగించడం వలన యాజమాన్యం నిర్దేశించిన టార్గెట్ ను త్వరగా చేరుకోవచ్చని అన్నారు. ప్రతీ ఉద్యోగి ఎటువంటి తొందరపాటు లేకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణ తో కూడిన ఉత్పత్తి తీయాలని ఉద్యోగులను కోరారు. ఈకార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సూర్య నారాయణ రాజు, సూపరింటెండెంట్ అఫ్ మైన్స్ రాజేశ్వర రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్, నరసింహ రావు, నీలపాల రామారవు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రముఖ కవి, అందెశ్రీ మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి..

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:



ప్రముఖ కవి ,రచయిప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఖజయ జయహే తెలంగాణఖ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిన అందెశ్రీ సోమవారం మృతి పట్ల రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ ఎమ్మెల్యే దంపతులు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ వెల్లడి**

*నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:*
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ



సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించి లబ్ధి పొందాలని ఆయన చెప్పారు. కొనుగోలు కేంద్రంకు రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో తేమ 17 శాతం ఉండే విధంగా ఆరబెట్టుకుని తీసుకురావాలని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు రేగళ్ల రవి, డైరెక్టర్లు మందడి వెంకట రామారావు, నల్లాని మల్లికార్జునరావు, పూర్ణ, శివరాజు, దండా సత్యనారాయణ, కంట జగన్నాథం, సొసైటీ సిఈఓ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు స్కిల్స్ పెంపొందించుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:*
ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చదువుతో పాటు మ్యాథ్స్ వినియోగం, స్కిల్స్ పెంపొందించుకోవలసిన అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. దీని వలన ఉన్నతమైన ఉద్యోగాలను పొందడానికి ఉపయోగపడుతుందని



ఆమె చెప్పారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మ్యాథ్స్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల మాథ్స్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ కే. జ్యోతిర్మయిరాణి ఆధ్వర్యంలో "ఎసెన్షియల్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" అనే అంశంపై 30 గంటల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ నిర్వహించారు. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కోర్స్ కన్వీనర్ ను ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ ఎన్.వెంకన్న, డాక్టర్ శర్మ, డాక్టర్ మార్జియాన తదితరులు పాల్గొన్నారు.న్థి

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లు:

**మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి.**

*తిరుమలాయపాలెం, నవంబర్ 10(ప్రభాత వార్త)*
పేదల సొంతింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ గ్రామంలో మేకరబోయిన మల్లయ్యకు తొలివిడతలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి



దర్వాజా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇల్లు అవసరమైన ప్రతి పేదవాడి కల నెరవేర్చే వరకు ఇందిరమ్మ ప్రభుత్వం వెనుకడుగు వేయదని చెప్పారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాలేదని బాధపడొద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హులందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తారని వెల్లడించారు. ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి, సంతోషంగా గృహ ప్రవేశం చేయాలని నరేందర్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లబ్ధిదారుడు మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాసంశెట్టికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాల

*కూసుమంచి, నవంబర్ 10 (ప్రభాతవార్త) :*
పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం పెరికసింగారం మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య ఆదివారం సాయంత్రం అకాల మరణం చెందగా, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సోమవారం నరసింహయ్య భౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతిరమేష్, కుంభం రామ కిరణ్ రెడ్డి, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, బకతట్ల ఉప్పయ్య, బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ, యాకుబ్ పాషా, నరసయ్య, బారి రమేష్, బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే నాయకుడు మంత్రి పొంగులేటి.

**మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్**

*తిరుమలాయపాలెం, నవంబర్ 10(ప్రభాత వార్త)*
ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ అన్నారు.



మండలంలోని మేడిదపల్లిలో మోర రంగమ్మ రెడ్డి, తిరుమలాయపాలెం కొలిచలం నాగేశ్వరావు, గోల్ తండాలో జర్పుల చంద్రు పలు కారణాలతో మరణించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుల భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా పొంగులేటి శ్రీనన్న ఉన్నారని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మోర చంద్రారెడ్డి, విజయపాల్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉప సిరిగద్దె ఉపేందర్, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, గోళ్ల లింగయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, మద్దికుంట్ల రామిరెడ్డి, వరిగడ్డి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే నాయకుడు మంత్రి పొంగులేటి.

**మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్**


*తిరుమలాయపాలెం, నవంబర్ 10(ప్రభాత వార్త)*
ప్రజల కష్టకాలంలో అండగా నిలిచే ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ అన్నారు. మండలంలోని మేడిదపల్లిలో మోర రంగమ్మ రెడ్డి, తిరుమలాయపాలెం కొలిచలం నాగేశ్వరావు, గోల్ తండాలో జర్పుల చంద్రు పలు కారణాలతో మరణించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుల భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా పొంగులేటి శ్రీనన్న ఉన్నారని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మోర చంద్రారెడ్డి, విజయపాల్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉప సిరిగద్దె ఉపేందర్, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, గోళ్ల లింగయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, మద్దికుంట్ల రామిరెడ్డి, వరిగడ్డి సాగర్, తదితరులు పాల్గొన్నారు.




# గతంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి.

**అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేత.**

*తిరుమలాయపాలెం, నవంబర్ 10(ప్రభాత వార్త)*
బచ్చోడు గ్రామంలో గతంలో ఉన్న కొనుగోలు సెంటరు ను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ సోమవారం ప్రజావాణిలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి మాట్లాడుతూ, వర్షాకాలంలో వేసిన వరి పంటల కోతలు ఆరంభించినప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం మాత్రం మొక్కుబడిగా సాగుతున్నదని, అదును దాటిపోతున్నా తగినన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడంతో అన్నదాతలు తాము పండించిన ధాన్యాన్ని తక్కువ ధరలకే మధ్య దళారులకు విక్రయిస్తున్నారు. గతంలో బచ్చోడు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ సీజన్ లో దానిని ఎత్తివేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బచ్చోడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి గోనె సంచుల లారీలు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే రైతుకు మద్దతు ధర ఇవ్వాలిని, ఇస్తామన్న బోనస్ ను రైతులకు అందించి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అంగిరేకుల రమణ సిపిఎం నాయకులు అంగిరేకుల నర్సయ్య, బింగి రమేష్, సిపిఐ ఎమ్మెల్ (న్యూ డెమోక్రసీ) కార్యదర్శి గొర్రెపాటి రమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల వద్ద దగా పడొద్దు





**వరి, పత్తి, మక్కా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి**

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

**కొత్తగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త:**

సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం, కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంనుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు. వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయ వంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు , మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడ కోసం సహకరించండి



**39వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్**

**సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం అందిస్తాం**

**సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు**

**గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, నవంబర్ 10 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగ స్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలు రూపొందిం చుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమి తమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ , అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధార పడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు. 300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం.. సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ కంపెనీలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభిం చామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు మాట్లాడుతూ... సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిది ద్దడానికి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరపున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభిం చాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేం దుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందిం చారు. అలాగే కొత్త గూడెం బస్టాండ్ ఆధునికీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీవాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమానికి డైరెక్టర్(పర్స నల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు శ్రీ ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), శ్రీ కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం) , జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం (పర్స నల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.



# మూగబోయిన తెలంగాణ అస్తిత్వ గొంతు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 10 ప్రభాతవార్త:**

తెలంగాణ అస్తిత్వ గొంతుక, రచయిత అందెశ్రీ ఆకస్మాత్తుగా కనుమూయడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, తెలంగాణ కు తీరని లోటు ఏర్పడిందని దళిత, బహుజన, రచయితల, కళాకారుల, మేధావుల (ద.బ.ర. క.మే.) ఐక్యవేదిక ఒక ప్రకటన లో తెలిపారు. అనేక సందర్భాలలో అందెశ్రీని కలుసుకొని తెలంగాణ ఉద్యమం గురించి అనేక సార్లు చర్చించిన అనుభవం తమ సంస్థ కు, సభ్యులకు ఉందని, తెలంగాణ ప్రగతి పట్ల ఆయన చిత్తశుద్ధిని మరువలేమని, అలాగే "మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు" పాట రిలీజ్ సందర్భంగా కూడా పాల్గొన్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన వాళ్లలో ప్రముఖ స్థానం అందెశ్రీ దని, ఆయన పాటలు ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చాయని, తన రచనల ద్వారా, మాటల ద్వారా తెలంగాణ సాధనకు ఎంతగానో ఆయన సహకరించారని పేర్కొన్నారు. ఆయన మరణంతెలంగాణ సమాజానికి, సాంస్కృతికి తీరని లోటు అని, "జయ జయహే తెలంగాణ" రాష్ట్ర గీతం ఉన్నంత వరకు ఆయన సజీవంగా ఉంటారని తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ దబరకమే వేదిక సభ్యులు కోమాకుల సీతారాములు, సయ్యద్ ఖుర్షీద్, డా. మద్దర్ల రమేష్, కొమిరి వెంకన్న, వెంకట్రాం నర్స య్య, వజ్రం నాగేశ్వర్రావు, పంజాల ఐలయ్య తదితరులు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన టౌన్ ఏసీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**




వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.దిదిగివిళీ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# డుమ్మా టీచర్లకు చెక్..

**పాఠశాలలో ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నేషన్ యాప్.హాజరు పక్కాగా ఉండేలా విద్యాశాఖ చర్యలు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అడుగులు. ముఖ హాజరుతో ఉపాధ్యాయులకు పెరుగుతున్న జవాబుదారీ తనం**

ఏన్కూరు,నవంబర్ 10,ప్రభాత వార్త :పాఠశాలలకు రాకుండా..విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విధులకు గైర్హాజర్ అవుతున్న ఉపాధ్యాయులను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఉ పాధ్యాయుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టింది.ఇందుకోసం పేస్ రికగ్నేషన్ అ టెండెన్స్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఈ మేరకు రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి.విద్యాశాఖ కార్యాలయాలలో ఉద్యోగులు..పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పా టించే విధంగా హాజరును వారే నేరుగా ఆన్లైన్లో నమోదు చేసుకునేలా యాప్ ను తీ సుకొచ్చింది.సంబంధిత ఉద్యోగి సెల్ ఫోన్ లోనే టీజీ ఎఫ్ ఆర్ ఎస్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసి వారి హాజరు నేరుగా ఆన్లైన్లో పంపించేందుకు ఏర్పాటు చేస్తుంది.గత ఏ డాది నుంచి రికగ్నేషన్ యాప్ ను ఉపయోగించి పాఠశాలల్లో విద్యార్థులు హాజరు శాతాన్ని నమోదు చేస్తున్నారు.ఫేస్ రికగ్నేషన్ యాప్ ఇలా..మండలంలో మొత్తం ప్రాథమిక పాఠశాలలు 34..ప్రాథమిక ఉన్నతపాఠశాలలు 08.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు10..ఉన్నాయి.ఈపాఠశాలల్లో మొత్తం సుమారు 200 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.ఈ పాఠశాలల్లో 2,373 మంది విద్యార్థిని వి ద్యార్థులు చదువుకుంటున్నారు.ఉద్యోగుల సమయపాలనకు కొత్తగా ప్రవేశపెట్టిన టీజీ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను సంబంధిత ఉద్యోగి స్మార్ట్ ఫోన్ లో డౌన్లోడ్ చేస్తారు. మొదటి గా ఉద్యోగి వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి.యాప్ ఇన్స్టాలే షన్ సమయంలో సంబంధిత కార్యాలయము..పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్.. లాటి ట్యూడ్లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు.ఒక్కసారి లాగిన్ అయిన తర్వాత యాప్ నిరంతరముగా వినియోగించవచ్చు.ఇక ఉద్యోగి ఉదయం నిర్దేశిత సమయా నికి కార్యా లయంలోకి వచ్చిన తర్వాత యాప్ ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ పై నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత అధికారికి చేరు తుంది.ఆఫీసులో పని సమయం ముగిసిన తరువాత క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి కార్యాలయాన్ని..విడిచి వెళ్లే సమయాన్ని..పని చేసిన గంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది.ఉత్తమ బోధనమే లక్ష్యంగా.. ప్రభుత్వం పాఠశాలలో.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఫి ర్యాదులు ఉన్నాయి.చాలామంది పనిచేస్తున్న చోట నివాసం




ఉండకుండా దూర ప్రా ంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ స్కూలుకు వేళకు చేరుకోవడం లేదు.ప్రధానో పా ధ్యాయులు..ఉపాధ్యాయులు పరస్పరం సహకరించుకుంటూ విధులకు హాజరు కా కుండా మరుసటి రోజు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పా ఠశాలలకు ఉపాధ్యాయులు డుమ్మ కొడుతున్నారని ఆరోపణలు రావడంతో ఫేస్ రి కగ్నేషన్ హాజరు నమోదు అమల్లోకి తెచ్చింది. ముఖ హాజరు ఉండాల్సిందే.. ఏన్కూరు ఎంఈఓ ఎన్.వి.ఎన్.వాసవి దేవి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలవుతున్న ముఖ హాజరు విధానం ఉపా ధ్యాయులకు కూడా అమలు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి.ఫేస్ రికగ్నేషన్ విధా నంతో జవాబు దారితనం పెరుగుతుంది.ఉద్యోగులు సమయపాలన పాటించరు. ఉపాధ్యాయులు పాఠశాలకు ముందస్తుగానే చేరుకుంటే విద్యార్థుల హాజరు అదే స్థాయిలో పెరుగుతుంది.సాంకేతిక లోటుపాట్లను సవరించి పగడ్బందీగా అన్ని ప్రభు త్వ విద్య సంస్థల్లో..కార్యాలయాలలో వర్తింపజేయాలి.బోధన..బోధ నేతర సిబ్బంది కి ఫేస్ రెకగ్నేషన్ యాప్ తో అటెండెన్స్ విధానము ఉండాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులు డుమ్మాలకు ఆలస్యానికి చెక్ పడుతుంది.

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన..



ఏన్కూరు,నవంబర్ 10, ప్రభాత వార్త :గ్రామాలలో అయ్యప్ప స్వామి నగర్ సంకీర్తన అంటే..అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరంతా ఊరేగింపుగా వెళ్లి అయ్యప్ప శ్లోకాలు..నామస్మరణ చేస్తూ భజనలు చేస్తూ సాగించే ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం.ఈ కార్యక్రమం అయ్యప్పస్వామి మాల ధరించి న భక్తులు..గురుస్వాముల ఆధ్వర్యంలో జరుగుతుంది.దీనివల్ల గ్రామంలో ఆధ్యాత్మి క వాతావరణం నెలకొంటుంది.మండల కేంద్రమైన ఏనుకూరులోని శ్రీ కోదండ రామా లయం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి పీఠం స్వాముల ఆధ్వర్యంలో హరిహరసుపుత్ర అయ్యప్ప స్వామి నగర సంకీర్తన క న్నుల పండువగా సాగింది.ముందుగా అయ్యప్ప స్వామి వారికి విగ్రహానికి అభిషేక ము నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏన్కూరు రామాలయం పీఠం అ య్యప్పలు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నుంచి హరిహర పుత్రుడైన మ ణికంఠ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి అయ్యప్పస్వాములు..భక్తులు ఊరేగింపుగా మాలధారులు..చెరువుకట్ట బజార్లోని దక్షి ణముఖ భక్తాంజనేయ స్వా మి వరకు..అక్కడ నుండి సాయినగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరము..శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వరస్వామి శివాలయం వరకు ప్రత్యేక దీపాలతో పుర వీధులలో ఊరేగింపు చేశారు.స్వామి వారికి మహిళలు నీళ్ల ఆరగించి..మంగళ హా రతులతో స్వాగతం పలికారు.భక్తులు స్వామి వారికి మంగళ హారతులు ఇచ్చి టెం కాయలు కొట్టినారు.అయ్యప్ప నామస్మరణ నినాదంతో పురవీధులన్నీ మారు మో గాయి.పురవీధులలో సుమారు ఐదు గంటలపాటు నగర సంకీర్తన..పల్లకి సేవ కొన సాగింది.హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామి పంచలోవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకి లో ఉంచి పల్లకి సేవ..నగర సంకీర్తన చేపట్టారు.ప్రత్యేకముగా అయ్యప్ప స్వామిని అలంకరించి..పల్లకిలో ఉంచి..పల్లకిని ప్రత్యేక పూలతో అలంకరించారు.గ్రామస్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు.నగర సంకీర్తనలో పాల్గొన్న అయ్యప్పలకు ప్రధాన రహదారికి ఇరువైపులు ఉన్న గృహస్తులు..వ్యాపార వర్గాలు భక్తులు అయ్యప్పలకు..శుద్ధ జలాన్ని పోసి భక్తిని చాటుకున్నారు.అయ్యప్ప స్వా ముల భక్తుల కీర్తనలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.అయ్యప్ప స్వాముల ప్రత్యేక నృత్యాలు..పాటల ద్వారా సందడి చేశారు.ఈ సందర్భంగా అ య్యప్ప స్వాములు మాట్లాడుతూ...దైవభక్తిని పెంపొం దించుకోవడం..సమాజంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడం..భగవంతుని నామస్మరణ ద్వారా..శాంతిని ఆనందాన్ని పొందడమే నగర సంకీర్తన కార్యక్రమం ము ఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు..బాలా బత్తులశివ స్వామి,కూరాకుల రా మారావు స్వామి,మూలగండ్ల కన్నయ్య స్వామి, రాజేష్ స్వామి,బండపల్లి బ్రహ్మ చారి స్వామి,వీరయ్య స్వామి,బంటి స్వామి,రాంబాబు స్వామి,గోపికృష్ణ స్వామి, హర్షవర్ధన్ స్వామి,కృష్ణస్వామి,నాగేశ్వరరావుస్వామి,సాయి స్వామి,శ్రీను స్వామి, చందు స్వామి,అరుణ్ స్వామి,సుబ్బు స్వామి,చారి స్వామి,గురుస్వాములు,అ య్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు

# నూతన స్తంభం ఏర్పాటు

## “ వార్త ప్రభావం “

కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:




కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభా న్ని ట్రాన్స్ కో అధికారులు,సిబ్బంది తొల గించారు.నూతన స్తంభాన్ని దాని స్థానం లో వేసి సమస్యను పరిష్కరించారు.ప్ర మాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభా న్ని తొలగించి భయాందోళన పరిస్థితు లను నివారించాలి అనే శీర్షిక వార్త తెలు గు జాతీయ దినపత్రికలో సోమవారం ప్రచురితమైనది.అట్టి శీర్షికకు కొత్త లింగా ల ట్రాన్స్ కో ఏ డి వై వి ఆనంద్ కుమార్, ఏ ఈ ఎన్.శ్రీనివాసులు స్పందించారు. ప్రమాదకర స్థితిలో గొల్ల బజారులోని జక్కుల వీరయ్య ఇంటి సమీపంలో ఉన్న కరెంటు స్తంభాన్ని సిబ్బంది సాయంతో తొలగించారు.దాని స్థానంలో నూతన స్తంభాన్ని అమర్చారు.తద్వారా సమస్యను పరిష్కరించారు.దీంతో భయాందోళనకర పరిస్థితులు తొలగిపోవడంతో ఆ కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.సమస్య పరిష్కారానికి తోడ్పడిన వార్త తెలుగు జాతీయ దినపత్రికకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది,కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

# ఎం బి బి ఎస్ సీటు సాధించిన జస్విన్ కుమార్ కు సన్మానం



వైరా టౌన్ నవంబర్ 10 (ప్రభాత వార్త)

వైరా శాంతినగర్,ఇందిరనగర్ కాలని 14 వర్డ్ కి చెందిన ఆదూరి ప్రేమ్ కుమార్ కుమారుడు ఆదూరి జస్విన్ కుమార్ కి వికారాబాద్ లోని మహావీర్ మెడికల్ కాలేజీలో ఎం బి బిఎస్ ఫ్రీ సీటు సాధించినందుకు గాను జై భీమ్ వారియర్స్ కమిటీ సభ్యులు సన్మానించారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన జస్విన్ కుమార్ కి ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషమని సభ్యులు తెలియజేశారు. నిరుపేదలకు ఉచితంగా సేవ చేయాలని వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు.మమ్మీ అర్జున్,మాజీ వార్డు సభ్యులు మోదుగ లక్ష్మయ్య,పమ్మిదాసు,కుక్కల నాగభూషణం, కరిశ రమేష్, చలపతి, వినోద్ కుమార్, నరసింహారావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుటకు ఉపాధ్యాయులు కృషి చేయా లని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల పిలుపునిచ్చారు.సోమవారం పాఠ శాలలో జన విజ్ఞాన వేదిక సహకారంతో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.టాలెంట్ టెస్ట్ ను హెచ్ఎం శైల ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు ఉత్సాహం గా విరివిగా పాల్గొనడం, విద్యార్థులను ఆ విధంగా తయారు చేసినందుకు హెచ్ఎం శైల ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధు లు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకండి

కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:

కామేపల్లి, పాత లింగాల,కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి స్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.కోత అనంతరం వరి,పత్తి పంట అవశేషాల సమర్థ వినియోగం,మామిడిలో సాగు పద్ధతులు,మామిడి అభ్యుదయ రైతు అభిప్రాయ స్వీకరకాన్ఫరెన్స్ లో జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ గురించి సంక్షి ప్త సమాచారం శాస్త్రవేత్తలు వివరిస్తారని తెలి పారు.రైతులకు పలు సలహాలు సూచనలు కూడా చేస్తారని తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఈ కాన్ఫరెన్స్‌లో సకాలంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తాం.!

**- ఆన్లైన్ గేమ్లు, బెట్టింగ్ యాప్స్ జోలికి వెళ్లకండి**

**- సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి**

**- ఇల్లందు డీఎస్పీ ఎన్.చంద్రబాను**

టేకులపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి స్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. టేకులపల్లి సిఐ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మండల కేంద్రంలోని 9వ మైల్ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ ) ని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు డీఎస్పీ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.పోలీసులను ఫోన్ చేసాం మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు.పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి,మాదకద్రవ్యాలంపై టేకులపల్లి సీఐ బత్తుల సత్యానారాయణ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుపోతుందని సిఐ బత్తుల సత్యనారాయణ అన్నారు.గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా,రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలురద్దవుతాయన్నారు.మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్లను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువతడ్రగ్స్ కుఅలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.యువత ఎక్కువమంది మత్తుపానీయా లకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు వదులుకుంటు న్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు. స్పెషల్ డాగ్స్ స్క్వాడ్ తో అనుమానం నోట్లు ప్రదేశాలను మొత్తాన్ని తనిఖీ నిర్వహించారు. గంజాయి రవాణా విక్రయాలు, గాంజాయిని వాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని గ్లాసులను అతికించే గమ్ము సైతం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సీఐ తెలిపారు. ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు అని ఎస్ఐ అలకుంట రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ రాయుళ్ల రెచ్చిపోతున్నారు. పట్టణాల్లో కాకుండా పల్లెల్లోకి కూడా ఈ విషసంస్కృతి పాకుతోంది. నిర్వాహకులు దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే బెట్టింగ్ పెట్టిన వారు గంటల వ్యవధిలో వేల నుంచి లక్షల రూపాయలను నష్టపోతున్నారు. ఈ ఊబిలో చిక్కుకున్న మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది. బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటోంది. చదువుకోవాల్సి న వయసులో బెట్టింగ్‌లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్‌లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఈ యొక్క బెట్టింగ్లకు పాల్పడకుండా చూడాలని, అలాగే ఆన్లైన్ గేమ్లు ద్వారా రమ్మీ, లూడో, పబ్జీ ఇలాంటి అనేక ఆన్లైన్ గేమ్లు ఫోన్లలో ఆడి లక్ష నుంచి కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారు అని ఎస్సై అలకుంట రాజేందర్ తెలిపారు.కార్డెన్ అండ్ సెర్చ్ లో 41 ద్విచక్ర వాహనాలను, 5 ఆటోలు పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని లేనియెడల ఈ వాహనాలను సీజ్ చేయబడుతుందని వారు తెలిపారు. వాహనాలను కొందరు వ్యక్తులు దొంగతనంగా పట్టణాల నుంచి గాని వేరే రాష్ట్రాల నుంచి గాని తీసుకొచ్చి అమాయకమైన ప్రజలకు అమ్ముతుంటున్నారు. లేక వాటిని కుదవ పెడుతున్నారు వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, సెకండ్ హ్యాండ్ వాహనాన్ని సరైన పత్రాలు ఉన్నాయా లేవని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కొనుగోలు చేయాలని వారి వద్ద నుంచి కొన్నట్టుగా అగ్రిమెంట్ రాయించుకోవాలని, త్వరగా నేమ్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, గుండాల సీఐ రవీందర్, ఇల్లందు ఎస్సై సూర్య, బోడు ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి, కొమరారం ఎస్సై నాగుల్ మీరా, ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్, పోలీస్ కానిస్టేబుళ్లు, సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు భూక్యా దల్ సింగ్ నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, భానుచందర్ పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఇల్లందు, నవంబర్, 10 ప్రభాతవార్త :



రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతుల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేదల అభ్యున్నతి పరమావధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. బూర్జవ పార్టీలకు సమానంగా కమ్యూనిస్టు పార్టీ నేతలు ప్రభుత్వం కింటాకు రూ.2400 నిర్ణయించినప్పటికీ వారు సొంతంగా ఒ రేటు నిర్ణయించడం సరైన పద్ధతి కాదన్నారు. కమ్యూనిస్టు పార్టీ సమాజానికి ఏమి సమాధానం చెబుతారో తెలపాలని ఈ సందర్భంగా తెలిపారు. రైతులను మోసం చేయాలని చూస్తే వారు ఎలాంటి వారైనా సరే వారిపై చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. వర్షాలు తగ్గాక గ్రామాల్లో అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, వైస్ చైర్మన్ బండారి శ్రీను, పిఎసిఎస్ డైరెక్టర్ కిన్నెర నరసయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి



ఖమ్మం నవంబర్ 10, ప్రభాతవార్త:

జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:



జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ కవి,గాయకుడు అయిన అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం తో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహోన్నత వ్యక్తి అందెశ్రీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తికి ప్రోత్సాహకంగా నంది అవార్డును అందించిందన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం కొత్వాల తెలిపారు.

# అందెశ్రీకి తెలంగాణ ప్రజానాట్య మండలి ఘన నివాళి

పాల్వంచ టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:



తెలంగాణ ప్రముఖ జానపద వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ఉద్యమకారుడు డాక్టర్ అందెశ్రీ మృతికి తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం స్థానిక సిఆర్ భవన్లో రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి వేముల కొండలరావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం ,జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి నిర్మల రాంబాబు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కొత్తపల్లి రామారావు, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు, రామాచారి, లాల్ పాషా, ఇట్టి వెంకట్రావు,అన్నారపు వెంకటేశ్వర్లు, వీసం శెట్టి పద్మజ, రవి, సత్యనారాయణ, నరహరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ఘనంగా అమరవాది జన్మదిన వేడుకలు..

**- సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 10:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను సోమవారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు కేకును కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కంచర్ల రామారావు, తొండెపు సుబ్బారావు, కొదుమూరి రమేష్, పెండ్యాల రామ నరసింహారావు, పెరుమాళ్ళ వాసు, చిట్లూరి మహేష్, ఉడుతా వెంకటేశ్వర్లు, వేముల నాగేశ్వరరావు, ఉడుతా పూర్ణచంద్రరావు, పెండ్యాల మురళి, వందనపు రామారావు, వందనపు రాఘవులు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## అందె శ్రీ మృతి సాహిత్య రంగానికి తీరని లోటు

**- నేలరాలిన తెలంగాణా సాహితీ శిఖరంప్రజా గాయకుడు బొబ్బల నాగేశ్వరావు**

**అశ్వాపురం,ప్రభాతవార్త నవంబర్ 10:**



అందెశ్రీ మృతికి సంతాపంగా గొల్లగూడెం గ్రామం లో అశ్వాపురం ప్రజా గాయకుడు బొబ్బల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ప్రజా కవి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ నేపథ్యంలో బొబ్బల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా గాయకుడు అందెశ్రీ పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారని, తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని,ఉద్యమ పాటలతో అందెశ్రీ కి ప్రత్యేక గుర్తింపు లభించిందని,వారు రచించిన రాసిన ˆజయ జయహే తెలంగాణ్థను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించారని,ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఖిజయ జయహే తెలంగాణఖి గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు.తెలంగాణా సాహితీ శిఖరం నేలరాలిందని,అందెశ్రీ మరణం సాహిత్య రంగానికి తీరని లోటనిఅందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలోబొబ్బాల నాగేశ్వరరావు,పొడియం అనిల్,భూతం వెంకన్న, బొబ్బాల వీరన్న,బొక్సిం రవి,బొబ్బాల క్రిష్ణ,తోట చిన్న సత్యనారాయణ, కమ్మాల యాకన్న,బొబ్బాల సీతారాములు,బారి రామక్రిష్ణ,మర్రి నాగరాజు, బొబ్బాల సాయి, వీరబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మిమిక్రీ దయాకర్ స్వామికి కిన్నెర అవార్డు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 10 ప్రభాతవార్త:**




ఖమ్మం కు చెందిన ప్రముఖ సీనియర్ మిమిక్రీ ఆర్టిస్టు టీవీ సినిమా ఆర్టిస్ట్ జాతీయస్థాయి అవార్డు గ్రహీత ధ్వని అనుకరణ సామ్రాట్ డాక్టర్ మిమిక్రీ దయాకర్ స్వామికి కిన్నెర అవార్డును ప్రధానం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్ కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిన్నెరా 48 వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో "మాయా వినోదం"పేరిట మిమిక్రీ మ్యాజిక్ మై ఫెస్టివల్ జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మిమిక్రీ రాజు, మెజీషియన్ సామల వేణు,గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు ఈ అవార్డును దయాకర్ స్వామి కి అందజేశారు,ఈ సందర్భంగా పలు కళా సంస్థలు, కళాపోషకులు, కళాకారులు, తదితరులు అభినందనలు ఆశీస్సులు అందజేశారు,దయాకర్ స్వామికి మరెన్నో అవార్డు రావాలని కోరుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వ్యతిరేక వార్తలపై చర్యలను వెంటనే చేపట్టాలి**

**- ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి**

**- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 10, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షి ంచాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షి ంచాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షి స్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షి ంచాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అందెశ్రీ మృతిపట్ల ఎమ్మెల్యే పాయం సంతాపం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10:**



ప్రజా వాగ్గేయకారుడు, ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన అకాల మరణం బాధాకరం అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రెండు నిమిషాలు మోనం పాటించి అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సింగరేణి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**- అందెశ్రీకి జోహార్లు**

ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయితఅందెశ్రీ ఆకస్మిక మరణం పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరనిలోటని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. అందెశ్రీ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి, ఆయన తోటి వాగ్గేయకారులకు సానుభూతి తెలిపారు. శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజా గీతా కారుడు అందెశ్రీకి విప్లవ జోహార్లు అర్పించారు.

## ఆయిల్ పామ్ లాభసాటి పంట

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, నవంబర్10, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు. దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష ్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష ్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు,